01ATP03F_01ATP03F.qxd 03-07-2024 PM 10:26 Page 1




అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

గురువారం 04 జూలై 2024 పేజీలు : 04


# కియా ఇండియా గ్రామీణ మహిళలకు సుస్థిర జీవనోపాధి కోసం నైపుణ్యాభివృద్ధితో శిక్షణ

- కియా ఇండియా అభివృద్ధి కార్యక్రమాలతో పెనుకొండ చుట్టు పక్కల గ్రామీణ మహిళల నైపుణ్యాలను పెంపొందిస్తోంది..
- 75 మంది గ్రామీణ మహిళలు ఒక్కొక్కరికి 21,000 స్టైఫండ్‌తో 90 రోజుల శిక్షణా కార్యక్రమం పూర్తి
- స్థాపించబడిన టింబక్టు సహకార సంఘాల ద్వారా 20 కంటే ఎక్కువ మంది సభ్యులకు రుణం మంజూరు





కార్యక్రమంలో మాట్లాడుతున్న కియా ఇండియా చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, మిస్టర్ కబ్డాంగ్‌లీ, కార్యక్రమానికి హాజరైన మహిళలు

**అనంతపురం, జులై 3 ప్రభాతవార్త బ్యూరో**

కార్పోరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సిఎస్ఆర్) ఇనిషియేటివ్‌ల ద్వారా గ్రామీణ మహిళలకు సాధికారత కల్పించేందుకు, తమ ప్లాంట్ ప్రాంగణానికి సమీపంలో ఆర్థిక స్వాతంత్ర్యాన్ని పెంపొందించడానికి కొనసాగుతున్న నిబద్ధతలో కియా ఇండియా ఒక ముఖ్యమైన మైలురాయిని ప్రకటించినందుకు ఆనందంగా ఉంది. కియా ఇండియా 90 రోజుల టైలరింగ్ శిక్షణా కార్యక్రమాన్ని విజయవంతంగా ప్రారంభించి, 75 మంది గ్రామీణ మహిళలకు అవసరమైన టైలరింగ్ నైపుణ్యాలను కలిగి ఉండి స్థిరమైన జీవనోపాధిని క ఒనసాగించేందుకు, వారి కుటుంబాలు, సమాజాల ఆర్థిక వృద్ధికి దోహదపడింది. టింబక్టు కలెక్టివ్, గ్రామీణ జీవనోపాధి పెంపునకు అంకితమైన ప్రఖ్యాత ఎన్‌జిఓ, అమ్మవారుపల్లి, గుట్టూరు, ఎర్రమంచి గ్రామాలలో నివసిస్తున్న గ్రామీణ మహిళల కోసం ఈ శిక్షణా కోర్సును అభివృద్ధి చేసింది. 90 రోజుల ఇంటెన్సివ్ ట్రైనింగ్‌తో ప్రారంభమైన ఈ ప్రోగ్రామ్, ఈ కాలంలో ప్రతి ట్రైనీకి 21,000 స్టైఫండ్‌ను అందించింది. ఈ శిక్షణ కోసం, పూర్తిగా సన్నద్ధమైన శిక్షణా కేంద్రాన్ని స్థాపించడానికి కియా ఇండియా రూ.40 లక్షలను కేటాయించింది. ఈ కేంద్రం కుట్టు యంత్రాలు, ముడి పదార్థాలు, పరికరాలు, సాధనాలను కలిగి ఉంది. ఇది అనుకూలమైన అభ్యాస వాతావరణాన్ని నిర్ధారిస్తుంది. అదనంగా, ఏడాది పొడవునా నిరంతర శిక్షణ సహాయం, సౌకర్యాల నిర్వహణ అందించబడుతుంది. 03 జులై 2024 అమ్మవారు పల్లి గ్రామంలో కియా ఇండియా చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, మిస్టర్ కబ్డాంగ్‌లీ, టింబక్టు కలెక్టివ్ కో-ఫౌండర్ శ్రీ బబ్లూ గంగూలీ సమక్షంలో ఘనంగా సన్మాన కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో కియా ఇండియా చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, మిస్టర్ కబ్డాంగ్ లీ మాట్లాడుతూ.. ఈ శిక్షణా కార్యక్రమం ద్వారా, కియా ఇండియా గ్రామీణ మహిళలకు స్థిరమైన జీవనోపాధిని సాధించడానికి, వారి సొంత వ్యాపారాలను ప్రారంభించి, ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి అవసరమైన నైపుణ్యాలను అందించడం లక్ష్యంగా పెట్టుకుంది, వారి కుటుంబాలు, కమ్యునిటీలకు చెందినవారు, ఇది కచ్చితంగా కియా విలువలలో ఒకటి, ప్రజలకు చట్టం చేయడానికి అధజకారం ఇవ్వండి. ఈ వేడుకల్లో శిక్షణ పొందిన మహిళలందరికీ అర్హత కలిగిన శిక్షణ పొందిన మహిళలకు కుట్టు కిట్‌లు, మెషిన్‌లతోపాటు దృవీకరణ పత్రాలను అందజేస్తారు. 75 మంది గ్రామీణ మహిళల్లో 20 కంటే ఎక్కువ మంది సభ్యులు తమ స్వంత సంస్థలను సా ్థపించబడిన టింబక్టు కో ఆపరేటివ్స్, దుర్గాశక్తి సొసైటీ, మ హాశక్తి ఫెడరేషన్ ద్వారా రుణం మంజూరు చేయబడింది. కియా ఇండియా ఇప్పటి వరకు తీసుకున్న కొన్ని సిఎస్ఆర్ కార్యక్రమాలలో ఆటో సర్వీస్ టెక్నీషియన్ ప్రోగ్రామ్, హెచ్‌వి మోటర్ వెహికల్ డ్రైవింగ్ ప్రోగ్రామ్, సుబ్బరాయుని పల్లిలో ప్లాంటేషన్ డ్రైవ్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పిహెచ్‌సి), పెనుకొండ, జడ్పి స్కూల్‌లో డైనింగ్ హాల్ నిర్మాణం, సిఎస్ఆర్ ప్రాజెక్టులకు వైద్య పరికరాలు, డేకేర్ షెల్టర్, గుట్టూరు, ఎలివేటెడ్ వాటర్ ట్యాంకులు మరింత చేపట్టబడుతుంది.

# విద్యార్థుల వేదింపులపై మంత్రి సవితమ్మకు లేఖ

- ఆకస్మిక తనిఖీ చేసిన మంత్రి - ఇన్‌చార్జ్ ఎస్ఓపై మండిపడ్డ మంత్రి
- హాస్టల్ ఇన్‌చార్జ్ వార్డెన్‌పై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు





హాస్టల్‌లో పరిస్థితులను పరిశీలించి ఎస్ఓపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న మంత్రి సవితమ్మ



**సోమందేపల్లి, జులై 3 ప్రభాతవార్త**

మండల పరిధిలోని పాపిరెడ్డిపల్లి కెజిబివి పాఠశాలకు సంబంధించిన విద్యార్థుల సమస్యలపై కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థులు బిసి సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మకు సమస్యలపై లేక రాశారు. ప్లీజ్ మా సమస్యలు పరిష్కరించండి అంటూ విద్యార్థుల సంతకాలతో లేక సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఉన్నతాధికారులకు సమస్యలపై తెలిపిన పట్టించుకోలేదంటూ లేఖలో ఆవేదన చెందారు. పాఠశాలల్లోనే సమస్యలు తెలిసిన ఎవరికి చెప్పుకోలేక దీనస్థితిలో ఉన్న తల్లిదండ్రులు ఉన్నారని ఈ పాఠశాలలో ఆరవ తరగతి నుంచి ఇంటర్ సెకండ్ ఇయర్ వరకు 250 మంది విద్యార్థుల పరిస్థితిపై వివరంగా లేఖలు రాశారు. ఈ క్రమంలో బుధవారం పాఠశాలను తనిఖీ చేసిన మంత్రి సవితమ్మ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణం శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేశారు. మీ ఇళ్లల్లో ఇలాగే వంట చేస్తారా..పిల్లలకు అంటూ మండి పడ్డారు. మంత్రి సమస్యలపై విద్యార్థినీలతో వ్యక్తిగతంగా మంత్రి సవితతో మాట్లాడారు. ముఖ్యంగా హాస్టల్ ఇన్‌చార్జ్ ఎస్ఓ శాలిని దేవి తమతో డబ్బులు వసూలు చేస్తున్నారని, అర్ధరాత్రి సమయంలో ఇన్‌చార్జ్ ఎస్ఓ హాస్టల్ నుంచి బయటికి వెళ్లడం, రావడం తమకు భయమేస్తోందని తెలియజేశారు. మంత్రి హాస్టల్‌లోని వంటగదిని పరిశీలించి అక్కడ కుళ్లిపోయిన కాయగూరలను చూసి హాస్టల్ వార్డెన్‌తో మీ ఇంటికి కూడా ఇలాంటి కాయగూరలతో భోజనాలు చేస్తారాంటూ ఆగ్రహాన్ని వెలబుచ్చారు. బాత్‌రూమ్స్‌లో పరిశీలించి శుభ్రంగా లేకపోవడంతో హాస్టల్ వార్డెన్‌పై మండి పడ్డారు. హాస్టల్ వార్డెన్ శాలిని దేవి వ్యవహారా శైలిపై, ఆమెపై వచ్చిన ఆరోపణలతో వెంటనే శాలిని దేవిపై శాఖపరమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మండలంలో ఇద్దరు ఎంఈఓలు ఉన్నా కూడా ఉపయోగం లేదని ఇప్పటికే విద్యార్థులు మీ వరకు ఈ సమస్యలు తీసుకువచ్చారని అయినా కూడా మీరు పట్టించుకోకుండా పోవడంతో నేడు విద్యార్థులు నాకు ఉత్తరం రాయవలసిన పరిస్థితి ఏర్పడిందని మీరే సక్రమంగా పని చేస్తే ఇలాంటి పరిస్థితి వచ్చేది కాదని మండల విద్యాధికారులపై మంత్రి అసహనం వ్యక్తం చేశారు. గతంలో కూడా ఈమెపై ఇలాంటి ఆరోపణలు వచ్చినా కూడా ఎందుకు ఈమెను ఇక్కడి నుంచి పంపించలేదని మండల విద్యాధికారులను మంత్రి ప్రశ్నించారు. ఇలాంటి ఘటనలు పునరావృతమైతే మీపై కూడా చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ పాఠశాలలో ఫిర్యాదులు పెట్టె ఏర్పాటు చేయాలని ఆ పెట్టెను ప్రతివారం పరిశీలించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివైయు రంగస్వామి, మండల విద్యాధజకారులు ఆంజినేయులు నాయక్, ఆనంద్‌బాబు, తెలుగుదేశం పార్టీ నాయకులు నీరుగంటి చంద్ర, డివి ఆంజినేయులు, మాజీ జడ్పిటిసి వెంకటరమణ, సిద్ద లింగప్ప, మాజీ ఎంపిటిసిలు కిష్ట, బావయ్య, టౌన్ కన్వీనర్ సురేష్, నల్లగొండరాయనపల్లి హరికృష్ణ, గుడిపల్లి రంగప్ప, బోర్ గోపాల్, మద్దిలేటి, జనసేన నాగరాజు, చాకర్లపల్లి శ్రీరాములు, ఆంజినేయులు తదితరులు పాల్గొన్నారు.



మంత్రితో హాస్టల్ విద్యార్థులు

# అంబేద్కర్ స్ఫూర్తితోనే చంద్రబాబు పాలన సాగుతోంది

- కులాలు మతాలు వద్దు మనమందరం ఒక్కటే - దళితులకు గతంలో ఎప్పడూ లేని విధంగా న్యాయం జరుగుతుంది - అంబేద్కర్ 133వ జయంతి ఉత్సవాల్లో ఎమ్మెల్యే పరిటాల సునీత





అంబేద్కర్ వవిగ్రహంకు నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత , కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే

**చెన్నేకొత్తపల్లి, జులై 3 ప్రభాతవార్త**

అంబేద్కర్ స్ఫూర్తితోనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పాలన సాగుతోందని, కులాలు మతాలు వద్దని మనమందరం ఒక్కటే కులం ఒకటే మతం అని మాజీ మంత్రి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. బుధవారం చెన్నేకొత్తపల్లి మండల కేంద్రంలో అందరివాడు ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో డా.బిఆర్. అంబేద్కర్ 133వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులుఅర్పించారు. దళితుల తోకలసి కేక్‌కట్‌చేసి సంబరాలు చేసుకున్నారు. అందరివాడు ఉత్సవకమిటీవారు భారీ గజమాల తో పరిటాల సునీతను సత్కరించారు. అనంతరం ఇటీవల 10వ తరగతిలో 500 మార్కులకుపైన వచ్చిన ఎస్సీ విద్యార్థులకు ప్రశంసా పత్రాలు, మెమెంటో అందజేసి, విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ.. అంబేద్కర్ రాజ్యాంగం వలన ఎంతో మంది, అణగారిన వర్గాల వారికి న్యాయం జరుగుతోందన్నారు. నేడు ఇంత మంది ఎస్సీ చట్ట సభలకు వెళ్తున్నారంటే అది ఆయన ఘనతేనన్నారు. అంబేద్కర్ కేవలం దళిత వర్గానికి చెందిన వారు మాత్రమే కాదని, ఆయన అన్ని వర్గాల అభ్యున్నతికి కృషి చేశారన్నారు. ఆయన స్ఫూర్తితోనే పాలన సాగిస్తున్న చంద్రబాబు, నేడు ఒక దళిత మహిళకు హోం మంత్రి పదవి ఇచ్చారన్నారు. అనంతరం అంబేద్కర్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటాన్ని వెండి రథంపై గ్రామంలోని పుర వీధుల గుండా ఊరేగిస్తూ వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ ముత్యాలరెడ్డి, హిందూపురంపార్లమెంట్ బిసి సెల్ అధ్యక్షులు కుంటిమద్ది రంగయ్య, టిడిపి హిందూపురం పార్లమెంట్ ఉపాధ్యక్షులు దండు ఓబులేసు, అంకె అమరేంద్ర, శీన, జనసేన మండల కన్వీనర్, ఇట్టి కోటి క్రాంతి, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు జిలకర ఆంజినేయులు, శ్రీనివాసరెడ్డి, సభాధ్యక్షులు ప్రసాద్, అంబేద్కర్ ఉత్సవ కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే పరిటాల సునీతను సత్కరిస్తున్న దృశ్యం

# కేసులను సకాలంలో పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి

## -జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్



సమీక్షా సమావేశానికి హాజరైన అధికారులు

**అనంతపురం కలెక్టరేట్, జూలై 3 ప్రభాతవార్త**

కంటెంప్ట్ కేసులను సకాలంలో పరిష్కరించేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ వివిధ శాఖల అధికారులను ఆదేశించారు. బుధవారం అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో కంటెంప్ట్ కేసులపై వివిధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కంటెంప్ట్ కోర్టులో నమోదైన వెంటనే చొరవ తీసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. కోర్టు కేసులు కంటెంప్ట్ వరకు పోకూడదని, ముందుగానే వాటి పరిష్కారానికి దృష్టి సారించాలని ఒకవేళ కోర్టు కేసులు కంటెంప్ట్ వరకు వచ్చినా వెంటనే దానిని పరిష్కరించి వివరాలు ఆన్‌లైన్ అప్‌లోడ్ చేయాలని ఆదేశించారు. ఆయా శాఖల పరిధిలో కంటెంప్ట్ కేసులను ఎలాంటి పెండింగ్ వుంచుకోరాదని, సకాలంలో పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. ఈ సందర్భంగా ఆయా శాఖల పరిధిలో కంటెంప్ట్ కేసులపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, సిపిఓ అశోక్‌కుమార్‌రెడ్డి, డిపిఓ ప్రభాకర్‌రావు, ఆర్అండ్‌బి ఎస్ఇ ఓబుల్‌రెడ్డి, డ్వామా పిడి వేణుగోపాల్‌రెడ్డి, డిటిసి వీర్రాజు, మైన్స్ డిడి నాగయ్య, డిఎండబ్ల్యుఓ రామసుబ్బారెడ్డి, బిసి వెల్ఫేర్ డిడి కుష్బూకొఠారి, డిసిఓ అరుణకుమారి, డిఎస్ఓ శోభారాణి, ఐసిడిఎస్ పిడి శ్రీదేవి, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజీలను శుభ్రం చేయించలేని చెత్త ప్రభుత్వం వైసిపిది

- ప్రతి రోజు చెత్త ఎత్తాల్సిందే.. డ్రైనేజీలు శుభ్రం చేయాల్సిందే - త్వరలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీని తీసుకొస్తాం - ప్రజలు పన్నులు చెల్లిస్తున్నారు.. మనం పనులు చేయాల్సిందే.. - నిర్లక్ష్యాన్ని సహించేది లేదు.. మున్సిపల్ అధికారులకు ఎమ్మెల్యే దగ్గుపాటి హెచ్చరిక - ఉదయమే పలు కాలనీల్లో పర్యటన.. పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణ



పారిశుద్ధ్యాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ దృశ్యాలు





**అనంతపురం అర్బన్, జులై 3 ప్రభాతవార్త**

కనీసం డ్రైనేజీలను కూడా శుభ్రం చేయించలేని, చెత్త ప్రభుత్వ పాలన నిన్నటి వరకు సాగిందని, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. బుధశారం ఉదయం ఎమ్మెల్యే పలు డివిజన్లలో ఆకస్మికంగా పర్యటించారు. రాంగనర్ పరిసర ప్రాంతాల్లో వీధులన్నీ కలియ తిరిగి పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. మున్సిపల్ అధికారులతో కలసి అసలు ఎక్కడెక్కడ లోపం ఉందన్నది పరిశీలించారు. వివిధ కూడళ్లలో చెత్త పేరుకుపోవడంపై ఎమ్మెల్యే అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎప్పటికప్పుడు చెత్తను తరలించేలా ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు. రాం నగర్ పార్క్ వద్ద దగ్గరుండి కార్మికులతో ఎమ్మెల్యే చెత్త తీయించారు. సానిటరీ ఇన్స్‌పెక్టర్లు, సానిటరీ అమినిటీస్, మేస్త్రీలు పర్యవేక్షణ జరుపుతున్నా, కార్మికులతో సక్రమంగా పనులు చేయించకపోవడం శోచనీయమన్నారు. నగరంలో ప్రజలు పన్నులు చెల్లిస్తున్నారని, వారికి కనీసం ఆరోగ్యకరమైన వాతావరణం ఇవ్వకపోతే ఎలా అనిప్రశ్నించారు. ముఖ్యంగా పార్కుల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు. నగరంలోని 36, 37, 38 డివిజన్లలో ఆయన ఉదయం నుంచి పర్యటించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మరువ వంక నడిమి వంక కాలువల్లో పూడిక తీత పనులు చేపట్టాలని ఆయన ఆదేశించారు. గత రెండేళ్లలో ఒక్కసారి కూడా ఇక్కడ పూడిక తీకపోవడంపై ఆయన గత ప్రభుత్వం మీద విమర్శలు గుప్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర నాయకులు గంగారామ్, పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కూచి హరి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళీ, టిడిపి నాయకుడు రాజీవ్‌రెడ్డి, టిఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు పోతుల లక్ష్మీనరసింహులు, మైనార్టీ నాయకుడు తాజుద్దీన్, టిడిపి మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఫిరోజ్, బలిజ సంఘం నాయకుడు రాయల్ మధు, టిఎన్‌టియుసి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ మోహన్, బాలప్ప, ఆదినారాయణ, దబ్బర బాలయ్య, స్థానికులు రిటైర్డ్ డిఈ నారాయణస్వామి, నెట్టెం సూరి, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తుంగభద్ర జలాశయానికి పెరుగుతున్న ఇన్‌ఫ్లో

- ఒకేరోజు 11,854 క్యూసెక్కుల వరదనీరు రాక... రైతుల్లో హర్షం- ఖరీఫ్‌కు సమాయత్తం



హొస్పేటలోని తుంగభద్ర జలాశయం(ఫైల్ ఫోటో)

**బళ్లారి, జూలై03, ప్రభాతవార్త;**

తుంగభద్ర జలాశయానికి వరదనీరు రాక ప్రారంభమయ్యింది. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు సోమవారం నుంచి తుంగభద్ర డ్యాంకు ఇన్‌ఫ్లో మొదలయ్యింది. సోమవారం 11,854 క్యూసెక్కుల వరదనీరు రాగా, రెండు రోజుల్లో 1.5 టీఎంసీల మేరకు నీరు వచ్చి చేరింది. శనివారంనాడు డ్యాం ఇన్‌ఫ్లో ప్రమాణం 1891 క్యూసెక్కులు ఉండగా, ఆదివారం 6,308 క్యూసెక్కులు, సోమవారానికి 11,524 క్యూసెక్కులు ఇన్‌ఫ్లో నమోదయ్యింది. దీంతో డ్యాంకు ఒకటిన్నర టీఎంసీల నీరు వచ్చి చేరింది. ప్రస్తుతం డ్యాంలో 6.782 టీఎంసీల నీరు నిల్వ ఉంది. జలాశయం ప్రస్తుత నీటిమట్టం 1584.15 అడుగులుగా ఉంది. ఇన్‌ఫ్లో ప్రమాణం ఇదేవిధంగా సాగితే త్వరలోనే జలాశయం భర్తీ కానున్నది. హెచ్‌ఎల్‌సీ, ఎల్లెల్సీ కాలువలకు నీరు వదిలే అవకాశం లేకపోలేదు. డ్యాంకు ఇన్‌ఫ్లో పెరుగుతుండడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఖరీఫ్ సాగుకు ఇప్పటికే కురిసిన వర్షాలకు పొలాలను సాగు చేసుకుని విత్తనాలు వేసుకున్నారు. వరినాట్లు కూడా సిద్ధం చేసి పెట్టుకున్నారు. డ్యాం నిండి కాలువలకు నీరు అందితే ఆయకట్టు భూములకు త్వరగా నీరు వదులుతారని రైతులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## వైకాపా కౌన్సిలర్లను టిడిపిలోకి చేర్చుకోవడం పట్ల సీనియర్లలో వ్యతిరేకత


టిడిపిలో చేరిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు

**కళ్యాణదుర్గం, జూలై 3 ప్రభాతవార్త**

కళ్యాణదుర్గం మున్సిపాలిటీలో వైస్‌చైర్మన్ తిమ్మప్ప, కౌన్సిలర్లు మహాలక్ష్మి తదితరులు బుధవారం స్థానిక తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు అమిలినేని అధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ చేరిన సంఘటన సీనియర్లలో కొందరు వ్యతిరేకిస్తున్న వైనం పార్టీలో వివాదానికి కారణం అవుతోందన్న చర్చ పార్టీ వర్గాల్లో సాగుతోంది.వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులెవరినీ పార్టీలోకి చేరేందుకు అంగీకరించేది లేదని టిడిపి అధినేత చంద్రబాబునాయుడు ఒకవైపు ప్రకటిస్తుంటే అందుకు విరుద్దంగా ప్రత్యర్థి పార్టీ నాయకులను సార్వత్రిక ఎన్నికలు పూర్తీ అయ్యాక తెలుగుదేశం పార్టీలో చేర్చుకోవడం ఎందుకని కొందరు అభిప్రాయపడుతున్నట్లు చర్చసాగుతోంది.ప్రధానంగా కళ్యాణదుర్గం వైఎస్ చైర్మన్‌గా ఉన్న తిమ్మప్ప రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరి, మంత్రి ఉషశ్రీచరణ్‌కు ముడుపులు ఇచ్చి వైఎస్ చైర్మన్ పదవి పొందారని, రాజకీయ అండ చూసుకుని రియల్ ఎస్టేట్ వ్యాపారంలో కళ్యాణదుర్గం ప్రాంతంలోని ఎందరినో మోసంచేసారని, ఇప్పటికీ చాలామందికి కొన్న భూమిని రిజిస్టేషన్ చేయించకుండా, మరికొందరికి డబ్బులు ఎగ్గొట్టి ఇంతకాలం అనంతపురానికి మకాం మార్చి తప్పించుకుతిరుగుతున్నారన్న అరోపణలు ఉన్నాయి. రియల్ ఎస్టేట్‌లోనే కాదు ఎన్నికల సమయంలో పత్రికలను ప్రకటనలు ఇచ్చి చెల్లించకుండా మొహం చాటేసిన సంఘటనలు కూడా ఉన్నట్లు అరోపణలు ఉన్నాయి.ఇలాంటి వారిని స్వార్థప్రయోజనాల కోసం అధికారంలో ఉన్న పార్టీలోకి చేరేందుకు తమకు అనుకూలురతతో ప్రయత్నాలు సాగించి పార్టీలో చేరుతున్నట్లు అరోపణలు ఉన్నాయి. ఎన్నికల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ కోసం పనిచేసిన వారిని ఎన్నికల అనంతరం పార్టీలోకి చేర్చుకోవడం వల్ల టిడిపి పుట్టినప్పటి నుండి పార్టీ కోసం పనిచేసిన సీనియర్లకు కొత్తవారి వల్ల నష్టం జరుగుతుందేమోన్న అవేదనలు వ్యక్తం అ వుతున్నాయి.

## నేడే జగద్గురు శ్రీ బసవేశ్వర విగ్రహావిష్కరణ

**కళ్యాణదుర్గం, జూలై 3 ప్రభాతవార్త**

వీరశైవుల అరాధ్యదైవం జగద్గురు శ్రీ బసవేశ్వర విగ్రహాన్ని బళ్లారిరోడ్డులోని శ్రీ బసవేశ్వరనగర్‌లో ఈనెల 4వ తేది గురువారం స్థానిక ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు చేతుల మీదుగా విగ్రహావిష్కరణ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి రాయదుర్గం మాజీ శాసనసభ్యులు, బిజెపి నేత కాపు రామచంద్రారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొంటారని, నియోజకవర్గ వ్యాప్తంగా వీరశైవులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## డయేరియాపై అవగాహన కార్యక్రమం

**కంబదూరు, జూలై 3 ప్రభాతవార్త**


అవగాహన కల్పిస్తున్న దృశ్యం

మండల పరిధిలోని అచ్చంపల్లి గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది డాక్టర్ యుగంధర్, హేమలత, ఆసియా, సూపర్‌వైజర్ హేమలత స్థానిక సర్పంచు కోకా ముత్యాలమ్మతో కలిసి ప్రజలకు డయేరియాపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ.. గ్రామాలలో పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకొని కాంచి చల్లార్చిన నీటిని తీసుకుంటూ పలు జాగ్రత్తలు పాటించాలని ప్రజలకు సూచించారు. ముఖ్యంగా చిన్నపిల్లల ఆరోగ్య విషయంలో నిర్లక్ష్యంగా ఉండకుండా అనారోగ్యానికి గురైన వెంటనే వైద్య సిబ్బందిని సంప్రదించాలని అన్నాను. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## బొబ్బు చర్మ వ్యాధి నివారణకు టీకాలు


టీకాలు వేస్తున్న పశువైద్యాధికారి

**బెలుగుప్ప, జూలై 3 ప్రభాతవార్త**

బెలుగుప్ప, గంగవరం గ్రామాల్లో ఉచిత బొబ్బ చర్మ వ్యాధి నివారణ టీకాలు పశువైద్యాధికారి రమేష్, సిబ్బంది టీకాలు వేశారు. ఈ సందర్భంగా పశువైద్యాధికారి మాట్లాడుతూ.. గంగవరం గ్రామంలో పశువులకు, గేదెలకు 376, బెలుగుప్ప తాండాలో96, బెలుగుప్పలో 228 పవువులు, గేదెలకు టీకాలు వేశామని తెలిపారు. ఇంకా కొన్ని గ్రామాల్లో కూడా పశువులకు, గేదెలకు ఉచితంగా బొబ్బచర్మ వ్యాధి టీకాలు వేస్తామని రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## శిథిలావస్థకు చేరుకున్న నీటి ట్యాంకు తొలగించాలని ప్రజల ఆవేదన....

**కణేకల్లు, జూలై 03 ప్రభాతవార్త:**

మండల పరిధిలోని ఎన్.హనుమాపురం గ్రామంలో మంచినీటి నిల్వచేసే ట్యాంకు శిథిలావస్థకు చేరుకుందని, ఎప్పుడు కూలుతుందోనని ప్రజలు భయంగా ఉన్నారు. ఆ గ్రామసర్పంచ్ జయరామ చౌదరిని అడగగా గత మూడు సంవత్సరాల నుండి ట్యాంకు శిథిలావస్థకు చేరుకున్న మాట వాస్తవమన్నారు. ట్యాంకు పైన మూత కూడా లేదని, ట్యాంకు మొత్తం పగుళ్ల తేలి కడ్డిలు కనపడుతున్నాయన్నారు. ఇదే విషయాన్ని ఎస్సీ దృష్టికి తీసుకువెళ్లినా ఇప్పుడు డబ్బులు లేవని డబ్బులు వచ్చిన తర్వాత మరమ్మత్తులు చేస్తామని చెప్పారన్నారు. కానీ మూడు సంవత్సరాలైనా ట్యాంకు మరమ్మత్తులు చేయకపోవడంతో నిరపయోగంగా ఉండి శిథిలావస్థకు చేరుకొని కూలడానికి సిద్దంగా ఉందని, ఈ ట్యాంకు ఎవరిపైన పడుతుందో అని భయంగా భంగా ఉందన్నారు. ట్యాంకు ఎక్కడానికి కూడా నిచ్చిన తప్పు పట్టడంతో నిచ్చెన లేకుండా పోయిందన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి శిథాలావస్థకు చేరుకున్న ట్యాంకును కూలదోచి నూతన ట్యాంకు నిర్మించి ప్రజల ప్రాణాలను కాపాడాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది.


శిథిలావస్తకు చేరుకున్న నీటి ట్యాంకు

## శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయం నిర్మాణానికి రూ.16 లక్షల విరాళం

**- రూ.2,01,116 చొప్పున అందించిన శాశ్వత ట్రస్టీలు**

**హిందూపురం, జూలై 3 ప్రభాతవార్త**

హిందూపురం పట్టణ నడిబొడ్డున ఐదు లాంతర్ల సర్కిల్ గాంధీచౌక్ ఎదురుగా నిర్మించనున్న శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాయం నిర్మాణం కొరకు బృహద్ దశ బుధవారం ఆరంభమైంది. దేవాలయం నిర్మాణ కమిటీ ప్రతినిధులు వ్యక్తిగతంగా ఒక్కొక్కరు 2,01,116 రూపాయల చొప్పున మొత్తం 8 మంది 16,08,928 రూపాయలను ఆలయ ఖజానాకు డిపాజిట్ రూపంలో విరాళం అందచేశారు. దేవాలయం కమిటీ గౌరవాధ్యక్షులు జెఇ వెంకటస్వామి, అధ్యక్షులు రాఘవేంద్ర, ఉపాధ్యక్షులు అంబికా రఘునాథ్, కార్యదర్శులు నిమ్మకాయల రాము, డైరెక్టర్లు చంద్రమోహన్‌యాదవ్, నెట్టప్ప, ఎస్ఎస్ అమర్నాథ్, ఆకుల సూర్యనారాయణ ఈ విరాళాలు అందించిన వారిలో వున్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ అతి త్వరలో ఆలయ నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని వెల్లడించారు. దాదాపు 6 కోట్ల వ్యయంతో చేపట్టనున్న ఈ ఆలయం నిర్మాణం కోసం భక్తులు విరివిగా ముందుకు వచ్చి తమ శక్తిమేర విరాళాలు అందించాలని వారు పిలుపునిచ్చారు. 2 లక్షలు ఆ పైన విరాళం అందించిన భక్తులను ఆలయ శాశ్వత ట్రస్టీలుగా పరిగణించబడుతుందని వివరించారు. భక్తులు ముందుకు వచ్చి దేవుని కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇంజనీర్ సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీ చేపట్టిన ఎస్ఐ


లైసెన్స్‌ను పరిశీలిస్తున్న ఎస్ఐ

**లేపాక్షి, జూలై 3 ప్రభాతవార్త**

మండలంలోని చోళసముద్రం సమీపంలో బుధవారం సాయంత్రం లేపాక్షి ఎస్ఐ గోపి సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా పలు వాహనాలను తనిఖీలు నిర్వహించారు. వాహనచోదకులకు లైసెన్స్‌లు వున్నాయా లేదా అని పరిశీలించారు. అదేవిధంగా వాహనాలకు అవసరమైన రికార్డులు వున్నాయాలేదా తనిఖీచేశారు. ఈసందర్బంగా ఎస్ఐ మాట్లాడుతూ వాహనదారులు రహదారినిబంధనలు పాటిస్తే ప్రమాదాలను నివారించవచ్చన్నారు. మద్యం సేవించి వాహనాలను నడపరాదన్నారు. అలాగే అతివేగం వల్లనే ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని పేర్కొన్నారు. తల్లిదండ్రులు 18 సంవత్సరాలలోపు పిల్లలకు మోటర్‌సైకిళ్లు ఇవ్వరాదని సూచించారు. ఒకవేళ ఇస్తే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేయాల్సి వుంటుందని సూచించారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## బిల్లు లేకుండా ఫర్టిలైజర్ అమ్మకాలు జరిగితే చట్టరీత్యా చర్యలు చేపడతాం.... ఏడిఏ లక్ష్మినాయక్..


సమావేశంలో మాట్లాడుతున్న ఏడిఏ లక్ష్మానాయక్...

**కణేకల్లు, జూలై 03 ప్రభాతవార్త:**

మండల వ్యాప్తంగా ఉన్న ఫర్టిలైజర్స్ దుకాణాదారులు బిల్లు లేకుండా విక్రయాలు జరిపితే చట్టరీత్యా చర్యలు చేపడతామని రాయదుర్గం ఏడిఏ లక్ష్మానాయక్ సూచించారు. ఈ సందర్బంగా వారితో సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం ఏడిఏ లక్ష్మానాయక్ మాట్లాడుతూ సీజన్ మొదలు అవుతున్న తరుణంలో రైతులకు అవసరం అయినటువంటి విత్తనాలు, ఎరువులు మరియు పురుగు మందులను అందుబాటులో వుంచుకోవాలని, అలాగే అమ్మకాలు జరిపేటప్పుడు ఎంఆర్‌పి ధరలకు మాత్రమే విక్రయించాలని, అలా కాకుండా అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు తెలిసినా బిల్లులు లేకుండా క్రయవిక్రయాలు జరిపితే వారు చట్ట రిత్యా శిక్ష ఉంటుందన్నారు. రైతులకు సూచనలు, సలహాలు అవసరం అయితే వ్యవసాయశాఖ టోల్ నెంబర్ 155251 కిసాన్ కాల్ పోన్ చేయవలెనని తెలియజేశారు. ఎరువు, పురుగుల మందులు దుకాణదారుల లైసెన్సులు మరియు ఇతర పత్రాలు సరిగా ఉండేటట్లు చూసుకోవాలన్నారు. దృవిపత్రాలు లేనివారు ఎవరైనా వుంటే చట్టరిత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ఎరువులు, విత్తనాలు మరియు పురుగు ముందులకు సంబంధించి నెలసరి రిపోర్ట్‌ని అందరూ ఇవ్వాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి మరియు రైతు డిపో చాంద్‌బాషా, కలేకుర్తి తుకారం, బలరాం మహేష్, గురప్పగారి శంకర్, గోపాల్‌రెడ్డి, మండలంలోని పురుగు మందుల మరియు ఎరువుల దుకాణాదారులు పాల్గొన్నారు.

## చిరుత సంచారం పై స్థానికుల భయాందోళన...

**రాయదుర్గం, జూలై 03 ప్రభాతవార్త:**

పట్టణంలోని కోటలో ఉన్న మారెమ్మ దేవాలయం సమీపాన ఉన్న నర్సోజీకుంటవద్ద చిరుతసంచరించినట్లు బుధవారం స్థానికులు పేర్కొన్నారు. మంగళవారం రాత్రి సమయంలో కొండవైపు నుంచి వచ్చి ముళ్ల పొదల మధ్య చిరుత సంచరించినట్లు స్థానిక కాలనీ వాసులు పేర్కొన్నారు. పశువుల పాకలోని దూడల కోసం చిరుత వచ్చిందని, కుక్కలు వెంటబడి అరవడంతో తాను లేని చూసి కేకలఉ వేయడంతో ముళ్ల పొదల్లోకి పరుగులు తీసిందని కాలనీ వాసుడు గంగాధర విలేఖర్లకు తెలిపారు.

## కొండ గుట్టలో అనుమాన్పాద స్థితి వ్యక్తి మృతి...

**రాయదుర్గం, జూలై 03 ప్రభాతవార్త:**

పట్టణంలోని బైపాస్ రోడ్డు సమీపంలో ఉన్న కొండ గుట్టల్లో అనుమానాస్పద స్థితితో ఓ వ్యక్తి బుధవారం మృతి చెందాడు. కళ్యాణదుర్గం తాలుకా లోని బ్రహ్మసముద్రం మండలంలోని ఎర్రడికేర గ్రామానికి చెందిన నాగరాజు అనే వ్యక్తి రాయదుర్గం పట్టణంలో వ్యవసాయ పరికరాలు తీసుకురావడానికి వచ్చి అనుమాన్పాదంగా మృతి చెందినట్లు బందువులు తెలిపారు. బుధవారం మధ్యాహ్నం మృతదేహాన్ని గుర్తించి బందువులకు సమాచారం అందించినట్లు పోలీసులు తెలిపారు.

## ఆసుపత్రిలో ఫించన్ సొమ్ము అందజేత....

**డి.హీరేహాళ్, జూలై 03 ప్రభాతవార్త:**


ఫించన్ సొమ్ము అందజేస్తున్న ఎంపిటిసి మల్లికార్జున...

ఆనారోగ్యంతో బళ్లారి ఓపిఐ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఫించన్ లబ్దిదారునికి చెర్లోపల్లి ఎంపిటిసి మొండి మల్లికార్జున ఫించన్ సొమ్మును అందజేశారు. డి.హీరేహాళ్ మండలంలోని సోమలాపురం గ్రామానికి చెందిన ఫించన్ లబ్దిదారుడు కురుబ శివకుమార్ గత వారం రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఎంపిటిసి బుధవారం సచివాలయ సిబ్బంది కార్యదర్శి రాజు, డిజిటల్ అసిస్టెంట్ తదితరులతో కలిసి లబ్దిదారుడిని పరామర్శించి ఫించన్ సొమ్మును అందించారు.

## బాలికల వసతి గృహాన్ని పరిశీలించిన ఎంపిడిఓ, ఎంఈఓ

**రాయదుర్గం రూరల్, జూలై 03 ప్రభాతవార్త:**


విద్యార్థులతో మాట్లాడుతున్న అధికారులు...

పట్టణంలోని దాసప్ప రోడ్డులో ఉన్న బాలికల సంక్షేమ వసతి గృహమును మండల పరిషత్ అభివృద్ధి అధికారి టి.అల్లాబకాష్ మరియు ఎంఈఓ-2 వెంకట రమేష్‌లు బుధవారం పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్ ఆదేశాల మేరకు వసతి గృహాలను పర్యావేక్షించడం జరిగిందన్నారు. అనంతరం విద్యార్థులతో వారు ముచ్చటించారు. సౌకార్యలు మరియు ఇతర వసతుల గురించి విద్యార్థులతో చరించి నివేదికను తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ సిబ్బంది మరియు ఎంఈఓ సిబ్బంది పాల్గొన్నారు.

## అధైర్యపడవద్దు అండగా వుంటాం

**- మాజీ ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి**


మాజీ ఎమ్మెల్యే వైవిఆర్ మాట్లాడుతున్న దృశ్యం

**గుత్తి, జూలై 3 ప్రభాతవార్త**

రాష్ట్రంలో నూతనంగా ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం ఏర్పడిన నేపథ్యంలో వైకాపా కార్యకర్తలు అధైర్యపడవద్దని తాము అన్ని విధాల అండగా వుంటామని మాజీ ఎమ్మెల్యే వై.వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక కెఎం ఫంక్షన్‌హాల్‌లో పట్టణ కన్వీనర్ హుసేన్‌పీరా ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతన ప్రభుత్వంలో పలుచోట్ల టిడిపి కార్యకర్తలు హింసకు పాల్పడుతున్నారని విమర్శించారు. అయినప్పటికి ఎవరూ ఆందోళన పడవద్దని అండగా వుంటామని ఆయన భరోసా కల్పించారు. ఈ సమావేశంలో మాజీ జెడ్‌పిటిసి ప్రవీణ్‌కుమార్, నాయకులు మంజునాథ్‌రెడ్డి, మల్లయ్యయాదవ్, సుభాష్‌రెడ్డి, మండల కన్వీనర్ గోవర్ధన్‌రెడ్డి, మాజీ ఎంపిపి కోనా మురళీధర్‌రెడ్డి, రాజన్న, మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు మైనుద్దిన్, రాజ్‌కుమార్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## 7న మడకశిరలో గార్మెంట్స్ జాబ్‌మేళా

**అమరాపురం, జూలై 3 ప్రభాతవార్త**

మడకశిర పట్టణంలోని యాదవ కళ్యాణమండపంలో ఈ నెల 7వతేదీన గార్మెంట్స్ జాబ్‌మేళా కార్యక్రమాన్ని మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మాజీ ఎంఎల్‌సి గుండుమల తిప్పేస్వామిల సమక్షంలో ఏర్పాటు చేస్తున్నట్లు మండల కన్వీనర్ గణేష్, ఎస్‌సి సెల్ నియోజకవర్గం అధ్యక్షులు జయకుమార్, మండల ప్రధాన కార్యదర్శి జయరామప్పలు తెలిపారు. 2024 సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా మాజీ ఎంఎల్‌సి గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ విడుదల చేసిన మడకశిర మేనిఫెస్టోలో నిరుద్యోగ యువతీ యువకులకు స్థానికంగా ఉపాధి కల్పించడానికి ప్రజలకు హామీ ఇవ్వడం జరిగిందని ఇందులో భాగంగానే ఇండియన్ డిజైన్ గార్మెంట్స్ ఫ్యాక్టరీలో పనిచేయడానికి దాదాపు 2 వేల మందికి ఉపాధి కల్పించడానికి కృషి చేసినట్లు వారు పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాలకు టిడిపి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్‌మూర్తి సేకరించిన 9704758648, 8328074070, 9573127079కు సంప్రదించాలని వారు కోరారు.

## డిగ్రీ ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోండి

**- విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపాల్‌ప్రభాకర్‌రెడ్డి సూచన**

**ధర్మవరం రూరల్, జులై 3 ప్రభాతవార్త**


కళాశాల ప్రిన్సిపాల్‌ప్రభాకర్‌రెడ్డి

పట్టణంలోని ప్రభుత్వ కేహెచ్ డిగ్రీ కళాశాలలో బిఏ, బికాం, బిఎస్సీ కోర్సులకు ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని, అదే విధంగా కళాశాలలో కూడా దరఖాస్తు చేసుకోవడానికి ఏర్పాట్లు కూడా పూర్తి చేశామని తెలిపారు. ఈ నెల 10వ తేది లోపు దరఖాస్తు చేసుకోవాలని, ఈ నెల 11 నుంచి 15 వరకు నచ్చిన కోర్సులకు ప్రవేశాలకు ఐచికంగా ఉంటుందని తెలిపారు. కావున ఈ అవకాశాన్ని డిగ్రీ చేరి విద్యార్థులు సద్వినియోగం చేసుకుని మంచి భవిష్యత్తుకు శ్రీకారం చుట్టాలని తెలిపారు. అదే విధంగా మా కళాశాలలో ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్, మహిళా సాధికారత, స్పోర్ట్స్ విభాగము, కంప్యూటర్ ట్రైనింగ్ కోర్సులు కూడా ఉంటాయని తెలిపారు. నిష్ణాతులైన అధ్యాపకులచే విద్యా బోధన ఉంటుందని తెలిపారు.

## ప్రభుత్వ నిబంధనలు అతిక్రమించి నడుపుతున్న పాఠశాలలపై చర్యలు తీసుకోండి

**- ఎంఈఓకి వినతిపత్రం అందజేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు**

**ధర్మవరం రూరల్, జులై 3 ప్రభాతవార్త**



ఎంఈఓకి వినతిపత్రం అందజేస్తున్న విద్యార్థి సంఘం నాయకులు

పట్టణంలో ప్రభుత్వ నిబంధనలకు అతిక్రమించి నిర్వహిస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఎంఈఓ గోపాల్‌నాయక్‌కు విద్యార్థి సంఘం నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘం నాయకులు నరేంద్ర పోతలయ్య మాట్లాడుతూ.. ప్రభుత్వ నిబంధనలను పాటించకుండా విద్యార్థులతో ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్నారని, పట్టణంలో జీవన జ్యోతి పాఠశాలలో విద్యార్థులకు ఎలాంటి మౌలిక వసతులు లేకుండా పాఠశాలలను నిర్వహిస్తారని దాదాపు వందలాది మంది విద్యార్థులు ఉండగా అందులో 10 మరుగుదొడ్లు మాత్రమే ఉండాయని ఎ లాంటి శానిటేషన్ చేయకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని విద్యార్థి సంఘాల నాయకులు వాపోయారు. విద్యార్థి సంఘం నాయకుల వినతి పత్రం మేరకు ఆపాఠశాలను ఎంఈఓ సందర్శించారు. ఆ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య ఎంత ఉన్నది, ఏ క్లాస్‌కుఎంత మంది విద్యార్థులు ఉన్నారు. క్లాస్ రూమ్‌లో ఉన్నవి, తదితర మౌలిక వసతులపై మరుగుదొడ్లపై ఆ పాఠశాల యాజమాన్యంతో కలిసి ఎంఈఓ గోపాల్‌నాయక్, తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం నాయకులు నందకిషోర్, సునీల్, శుక్రుల్, సాయినాథ్, పురుషోత్తం, భరత్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## మిరప రైతులు డిజిటల్ గ్రీన్‌ను వినియోగించుకునేలా చూడండి

**-ఆర్బీకే సిబ్బందికి అవగాహన కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి ఫిరోజ్‌ఖాన్**

**ఉరవకొండ, జూలై 3 ప్రభాతవార్త**


అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా ఉద్యాన అధికారి ఫిరోజ్‌ఖాన్

మిరప సాగు చేసే రైతులు డిజిటల్ గ్రీన్‌ను వినియోగించుకునేలా వారికి అవగాహన కల్పించాలని జిల్లా ఉద్యాన అధికారి ఫిరోజ్‌ఖాన్ సూచించారు. పట్టణంలోని లయన్స్‌క్లబ్ స్టడీ, యోగ కేంద్రంలో బుధవారం రైతు భరోసా కేంద్రం సిబ్బందికి డిజిటల్ గ్రీన్ వినియోగంపై స్థానిక ఉద్యాన అధికారి నెట్టికంటయ్య అధ్యక్షతన అవగాహన సదస్సు జరుగగా ఆయనతోపాటు ఏడీఏ పద్మజ, డిజిటల్ గ్రీన్ (ఎస్జీఓ) యశోద హాజరయ్యారు. ఈ సందర్బంగా జిల్లా ఉద్యాన అధికారి ఫిరోజ్‌ఖాన్ మాట్లాడుతూ రైతులకు పంట పెట్టినప్పటి నుండి కోతల వరకు ఐవీఆర్ఎస్ ద్వారా తగిన సూచనలు, సలహాలు అందుతాయన్నారు. చాట్ బోట్ వాట్సాప్ గ్రూప్‌లో రైతులు తమ దృష్టికి తీసుకొచ్చిన సమస్యను ఆర్బీకే సిబ్బంది మెసేజ్ పెడితే వెంటనే దానికి పరిష్కారం వస్తుందన్నారు. పురుగుల మందులు వినియోగించకుండా పంట పండించడానికి ఇంటిగ్రేటెడ్ న్యూట్రీన్ మేనేజ్‌మెంట్ ప్రోటోకాల్ ప్రకారం సాగు పద్దతులు పాటిస్తే రైతులు క్వింటాల్‌కు 1,500 రూపాయల నుండి 2,000 రూపాయల వరకు అదనపు ఆదాయం పొందడానికి వీలుంటుందన్నారు. ఈ విషయమై ఆర్బీకే సిబ్బంది రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్బీకే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అప్పుల బాధతో యువకుడు మృతి

**బత్తలపల్లి, జూలై 3 ప్రభాతవార్త**

చేసిన అప్పులు తీర్చలేక పోవడం, భార్య అనారోగ్యం తదితర కారణాలతో మనోవేదనకు గురైన యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. గ్రామస్తులు, కుటుంభ సభ్యులు తెలిపిన వివరాల మేరకు డి.చెర్లోపల్లి గ్రామంలో బెస్త శ్రీనివాసులు(35) మంగళవారం రాత్రి అప్పులతో మనోవేదనకు గురై మృతిచెందాడు. మృతుడు ప్రైవేటు బ్యాంకులో ఇంటిపై రుణం తీసుకుని సకాలంలో కట్టకపోవడం, భార్య తీవ్ర అనారోగ్యంకు గురికావడం లాంటి కారణాలతో గత కొన్ని రోజులుగా మనోవేదనతో వుండేవారన్నారు. మృతునికి భార్యతో పాటు కుమార్తె వున్నారని, ప్రభుత్వమే తమను ఆదుకోవాలని కుటుంభ సభ్యులు కోరారు.

## మంచి నీటితోనే ఆరోగ్యం

**బత్తలపల్లి, జూలై 3 ప్రభాతవార్త**


మంచినీటి పథకాన్ని ప్రారంభిస్తున్న టిడిపి మండల కన్వీనర్


పథకం ప్రారంభానికి హాజరైన ఉమ్మడి పార్టీల నేతలు

మానవ జీవన విధానంలో మంచినీటికి అత్యంత ప్రాముఖ్యత వుందని, కలుషితమైన నవజాజంలో స్వచ్ఛమైన మంచినీరు ఎంతో అవసరమని టిడిపి మండల కన్వీనర్ గోనుగుంట్ల నారాయణరెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో తాడిపత్రి రోడ్డుకు వున్న ఎన్టీఆర్ సుజల స్రవంతి మంచినీటి పథకాన్ని ఆయన ఉమ్మడి పార్టీల నేతలతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచినీటి ప్రాముఖ్యతను అందరూ తెలుసుకోవాలన్నారు. శుద్దమైన మంచినీటిని తాగడం వలన మనిషికి ఆరోగ్యకరమైన జీవనం ఒనగూరుతుందన్నారు. అంతకు ముందు ఆయన రిబ్బన్ కత్తిరించి పథకాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆకులేటి వీరనారప్ప, జనసేన కన్వీనర్ పూల రవి, అమర్నాథ్‌చౌదరి, సురేంద్రనాయుడు, నెట్టెం రమణ, జక్కంపూటి నాగభూషణ, గడుపూటి రమేష్, సదాశివ, జొన్నలగడ్డ రంగానాయుడు, ఎల్ ఎస్ సుభహాన్, అయ్యప్ప, ఐటిడిపి హరి తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణ మందిరంలో విశేష పూజలు

**-ద్వాదశి సందర్భంగా అభిషేకాలు, తులసి అర్చన**

**ఉరవకొండ, జూలై 4 ప్రభాతవార్త**



పట్టణంలోని కృష్ణ మందిరంలో స్వస్తిశ్రీ క్రోధి నామ సంవత్సరం జేష్టశుద్ధద్వాదశి సందర్భంగా బుధవారం స్వామివారికి ప్రత్యేక పూజలు కొనసాగాయి. యాదవ సంఘం ఆధ్వర్యంలో అర్చకుడు సాయి ప్రాతఃకాలంలో కృష్ణ భగవానుడి మూలవిరాట్‌కు విశేష అభిషేకాలు నిర్వహించి తలసి అర్చన, అలంకరణ మంగళహారతి కార్యక్రమాలు నిర్వహించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు చెందిన భక్తులు స్వామివారిని దర్శించుకోగా వారికి అన్న ప్రసాదాన్ని అందించారు.

## బ్యాక్టీరియా, వైరస్, సూక్ష్మజీవులవల్ల అతిసార వ్యాప్తి

**-బూదగవి జెడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం**

**ఉరవకొండ, జూలై 3 ప్రభాతవార్త**

బ్యాక్టీరియా, వైరస్, సూక్ష్మజీవులవల్ల అతిసార వ్యాప్తి చెందుతుందని పెద్ద కౌకుంట్ల పీహెచ్‌సీ హెల్త్ ఎడ్యుకేటర్ యు.వెంకటరమణ తెలిపారు. మండల పరిధిలోని బూదగవి గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో బుధవారం విద్యార్థులకు పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ పి.వి.అనికేత్ ఆధ్వర్యంలో అతిసార, కీటక జనిత వ్యాధుల నియంత్రణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా యు.వెంకటరమణ మాట్లాడుతూ మూడు లేదా ఎక్కువసార్లు పలుచని ద్రవ విరేచనాలైనట్లైతే దాన్ని అతిసార వ్యాధిగా పరిగణిస్తారన్నారు. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించడమే కాకుండా ప్రతిరోజూ భోజనానికి ముందు, మల విసర్జన తరువాత చేతులు శుభ్రం చేసుకోవాలన్నారు. సురక్షితమైన తాగునీటిని సేవించాలని, కాచి చల్లార్చిన నీరు లేదా క్లోరిన్‌తో శుద్ధి చేసిన నీటిని మాత్రమే తాగాలన్నారు. ప్రతిఒక్కరూ వ్యక్తిగత మరుగుదొడ్లు వినియోగించాలని తద్వారా 70శాతం జబ్బులను నివారించవచ్చన్నారు. ఈ సందర్బంగా ఓఆర్ఎస్ ద్రావణం తయారు చేసే విధానాన్ని డెమో ద్వారా వివరించి పరిసరాల పరిశుభ్రత, దోమల నివారణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీహెచ్ఎస్ ఉపాధ్యాయులు శ్రీనివాసులు, నజీరుద్దీన్, ఆరోగ్య సహాయకుడు ప్రసాదరావు, ఎంఎల్‌హెచ్‌పీ ప్రియాంక, ఏఎన్ఎం షబానాబేగం, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న హెల్త్ ఎడ్యుకేటర్ యు.వెంకటరమణ

03ATP03_03ATP03.qxd 03-07-2024 PM 10:41 Page 1



# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించండి

## - నీళ్ల పప్పు.. మజ్జిగ లేకుండా మధ్యాహ్న భోజనం - కెజిబివిని ఆకస్మిక తనిఖీ చేసిన తహాశీల్దారు శోభన్‌బాబు, ఎంపిడిఓ బివి రమణ



రికార్డులను తనిఖీ చేస్తున్న తహాశీల్దారు శోభన్‌బాబు



కెజిబివి విద్యార్థులకు భోజనం వడ్డిస్తున్న దృశ్యం



మధ్యాహ్న భోజనం పరిశీలిస్తున్న ఎంపిడిఓ బివి.రమణ

శింగనమల, జులై 3 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని కెజిబి విని బుధవారం తహాశీల్దారు శోభన్ బాబు, ఎంపిడిఓ బివి.రమణ, ఎంఈఓ-1 నరసింహరాజు, ఎంఈఓ-2 శివ ప్రసాద్, మధ్యాహ్న భోజనం ఆకస్మిక తనిఖీ నిర్వహి ంచారు. ఈ సందర్భంగా విద్యార్థి నీలకు నీళ్ల పప్పు, మజ్జిగ లేకుండా వడ్డిస్తున్న దృశ్యాన్ని వారు గమనించారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ ఎస్ఓతో వారు మాట్లాడుతూ.. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, ప్రభుత్వం సూచించిన మెనూ కచ్చితంగా పాటి ంచాలని, నీళ్ల పప్పు చేయడం మానుకుని బ్యాళ్లు అధికంగా వేసి గట్టి పప్పు చేసి వడ్డించాలన్నారు. మజ్జిగ లేకుండా భోజనం చేయడం వారు తప్పు బట్టారు. ఎందుకు ఇలా చేశారని వివరణ అడగడంతో ఇన్‌చార్జ్ ఎస్ఓ మాట్లాడుతూ.. మంగళవారం సాయంత్రం తోడు వేసిన పెరుగు పగిలి పోవడంతో విద్యార్థులకు నేడు మజ్జిగ వేయలేదని ఆమె సూచించారు. అనంతరం రెగ్యులర్ ఎస్ఓ శిక్షణ తరగ తులకు వెళ్లినట్లు ఇన్‌చార్జ్ ఎస్ఓ తెలిపారు. అనంతరం తహాశీల్దారు శోభన్‌బాబు స్టాక్ రిజిస్ట్రా ర్‌ను పరిశీలించగా రికార్డు అసంపూర్తిగా ఉన్నట్లు ఆయన తెలిపారు. రికార్డు ఎప్పటికప్పుడు పూర్తిగా చేయాలని ఆయన తెలిపారు. లెసన్స్, టైం టేబు ల్‌ను కచ్చితంగా పాటించాలని వారు తెలిపారు. కెజిబివి పాఠశాలలో ఉన్న విద్యార్థినీలకు ఆన్‌లైన్‌రికార్డు చేసిన విద్యార్థులకు తేడా గమనించిన అధికారులు మరోసారి ఇటువంటి తేడా లేకుండా కచ్చితంగా ఆన్‌లైన్‌లో ప్రతి విద్యార్థినిని నమోదు చేయాలని హెచ్చరించారు. ఈ సందర్భంగా విద్యార్థి నీలతో ప్రత్యేకంగా వారు మాట్లాడుతూ.. పాఠశాలలో ఏవైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు అధికారులతో మాట్లాడుతూ.. ఎటువంటి సమస్యలు లేవని తెలిపారు.

# ఫేషియల్ అటెండెన్‌లో వేయడంలో అదే నిర్లక్ష్యం...!

## బుధవారం 458 మంది టీచర్లు, ఉద్యోగులు అటెండెన్స్ వెయ్యని వైనం జిల్లా విద్యాశాఖ అధికారి నిర్లక్ష్యమే కారణం



బుధవారం టీచర్లు, నాన్ టీచింగ్ ఉద్యోగుల ఫేషియల్ అటెండెన్స్ రిపోర్టు

అనంతపురం న్యూటౌన్, జూలై 3 ప్రభాతవార్త

ఫేషియల్ యాప్‌లో అటెండెన్స్ వేయంలో కొందరు టీచర్లు, నాన్ టీచింగ్ ఉద్యోగులు అదే నిర్లక్ష్యం చేస్తున్నారు. బుధవారం నుంచి ప్రతి టీచర్, ఉద్యోగి ఖచ్చితంగా అటెండెన్స్ వేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాలు జారీ చేసినప్పటికీ 458 మంది టీచర్లు, నాన్ టీచింగ్ ఉద్యోగులు అటెండెన్స్ వేయ్యకపోవడం గమనార్హం. అనంతపురం జిల్లాలోని కొందరు టీచర్లు, నాన్ టీచింగ్ ఉద్యోగులు గత నెల 13వ తేదీ నుంచి ఫేషియల్ యాప్‌లో ఉదయం 9 గంటల లోపు అటెండెన్స్ వేయడంలో నిర్లక్ష్యం చేస్తుండటంపై ఈనెల 2న వార్త దినపత్రికలో ఫేషియల్ అటెండెన్స్‌కు దూరంగా....529 మంది టీచర్లు...! అనే శీర్షికతో కథనం ప్రచురితం అయింది. ఇందుకు డీఈవో బి.వంలక్ష్మి స్పందించి అదే రోజు ఎంఈవోలతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించి బుధవారం నుంచి ప్రతి టీచర్, నాన్ టీచింగ్ ఉద్యోగి ఉదయం 9 గంటల లోపు ఫేషియల్ యాప్‌లో అటెండెన్స్ ఖచ్చితంగా వేసేలా చర్యలు తీసుకోవాలని ఎంఈవోలను ఆదేశించారు. కానీ బుధవారం ఉదయం 10 గంటల లోపు ఆన్‌లైన్ రిపోర్టు ఆధారంగా 458 మంది టీచర్లు, నాన్ టీచింగ్ ఉద్యోగులు ఫేషియల్ అటెండెన్స్ వేయ్యలే దని ఐటి సెల్ విభాగం గుర్తించి డీఈవో దృష్టికి తీసుకెళ్ళింది. తర్వా త ఉదయం 11 గంటలకు ఆన్‌లైన్ రిపో ర్టు తీయగా 249 మంది టీచర్లు, నా న్ టీచింగ్ ఉద్యోగులు ఫేషియల్ అటె ండెన్స్ వేయ్యలేదని గుర్తించారు. కానీ బుధవారం నుంచి ఏ ఒక్క టీచర్, ఉద్యోగి ఉదయం 9 గంటల లోపు ఫేషియల్ యాప్‌లో అటెండెన్స్ వేయ్యకపోతే వారిపై ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామని డీఈవో చెప్పారు. కానీ డీఈవో చెప్పిన విధంగా అటెండెన్స్ వేయ్యడంలో నిర్లక్ష్యం చేసిన టీచర్లు, నాన్ టీచింగ్ ఉద్యోగులపై ఎలాంటి చర్యలు తీసుకో కపోవ డం గమనార్హం. కనీసం ఇప్పటికైనా డీఈవో నిర్లక్ష్యం వీడి ఫేషియల్ అటెం డెన్స్ వేయ్యడంలో నిర్లక్ష్యం చేస్తున్న టీచర్లు, నాన్ టీచింగ్ ఉద్యోగులపై చర్యలు తీసుకోవాలని పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# పించన్ల పంపిణీ కరపత్రంపై పవన్ కళ్యాణ్, ఎన్టీఆర్ ఫోటోలు, లేకపోవడం వ్యూహాత్మకమా.. కుట్రపూరితమా..? - కెవి.రమణ విశ్లేషణ

అనంతపురం, జులై 3 ప్రభాతవార్త బ్యూరో

పించన్లు పంపిణీ కరపత్రంపై పవన్ కళ్యాణ్ ఫోటో ఎందుకు లేదు..? ఇతని పేరే కాదు ఎ వరి పేరు మీద పించన్లు కొనసాగుతున్నాయో అలాంటి ఎన్టీ ఆర్ ఫోటో కూడా లేకపోవడం గమనార్హం. కారణం ఎన్టీఆర్ ముద్రను తుడిపివేయడం, అదే సందర్భంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటులో పవన్ కళ్యాణ్ పాత్ర నామమాత్రమేనని, ఇది నా సొంత బలం అని చెప్పుకోవడానికే, పవన్ క ళ్యాణ్‌ను మనం ఉపయోగించుకోవాలే గాని మనం అతనికి ఏ మాత్రం ఉపయోగపడకూడదు. తద్వారా అతనిని బలహీనుని చేయాలి, అలా చేస్తే కాబోయే కాలంలో మనకు అతడే ప్రత్యామ్నాయం కావచ్చునని దుష్ట పన్నాగం, కనుక తమను మనకు కరివేపాకు మాత్రమేనన్న వ్యూహాత్మక ఆలోచనను తెలుగుదేశం పార్టీ శ్రేణులలో పంపించడంలో భాగమే, ఇలాంటి ఆలోచనలు చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్యలు. వాడుకొని వదిలేసే అలవాటు ఈనాటిదికాదు.తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, తన మామ ఎన్టీఆర్ పరిపాలనలో ప్రవేశ పెట్టిన సంక్షేమం, అభివృద్ధిపైన అతని ముద్ర ఉండకూడదదని, అతను ప్రవేశ పెట్టిన సారా నిషేదాన్ని ఎత్తివేశాడు. రెండు రూపాయల కిలో బియ్యాన్ని ఐదు రూపాయలు చేశాడు. 40 టీఎంసీలతో ఏర్పాటు చేసిన హంద్రీనీవాను ఐదు టీఎంసీల మంచి నీళ్ల ప్రాజెక్టుగా మార్చడానికి ప్రయత్నఇంచడం, మనం చూసినవే కదా. వెన్నుపోట్లలో ప్రపంచంలోనే ఆరితేరిన ఏకైక నాయకుడు ఎవరైనా తిట్టే వారితోనే అంటకాగే బాపతు. కాబట్టి ఇలాంటి విషయాలలో పవన్ కళ్యాణ్ జాగ్రత్తతో మెలగాలి, లేకుంటే వారి పార్టీ కార్యకర్తలైనా అతనిని జాగృతం చేయాలి, లేకుంటే ఇతనికి కూడా ఎన్టీఆర్ గతే పడుతుందని రాష్ట్ర అభివృద్ధి వికేంద్రీకరణ సాధన సమితి అధ్యక్షులు కెవి.రమణ ఒక ప్రకటన ద్వారా తెలిపారు.

## కౌన్సిలింగ్ ద్వారా ఖాళీ సీట్లు భర్తీ

అనంతపురం న్యూటౌన్, జులై 3 ప్రభాతవార్త

అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాలోని మహాత్మ జ్యోతిబా పూలే బిసి గురుకుల పాఠశాలలో 6, 7, 8, 9వ తరగతులలో ఖాళీగా ఉన్న సీట్లకు అబ్బాయిలకు ఈ నెల 2, 3 తేదీల్లో ఉదయం 10 నార్పల మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిరావు పూలే బిసి గురుకుల పా ఠశాలలో మెరిట్ జాబితా ప్రకారం 1:2 నిష్పత్తితో 63 సీట్లకు గాను 126 మంది విద్యార్థులకు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కౌన్సిలింగ్ జోనల్-4 ఆఫీసర్ రాజేంద్రకుమార్‌రెడ్డి, అన్ని మహాత్మా జ్యోతిబాపూలే బిసి గురుకుల పాఠశాలల ప్రధానాచార్యుల వారి ఆధ్వర్యంలో అడ్మిషన్లు ప్రశాంత వాతావర ణంలో భర్తీ చేశామని అనంతపురం జిల్లా బిసి గురుక ఉల పాఠశాలల కన్వీనర్ సంగీత కుమారి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## ఎస్ఎస్‌బిఎన్ డిగ్రీ కళాశాలలో డిగ్రీ అడ్మిషన్ సహాయ కేంద్రం ఏర్పాటు

అనంతపురం న్యూటౌన్, జులై 3 ప్రభాతవార్త

2024-25 విద్యా సంవత్సరముకు ఆన్‌లైన్‌లో జరుగుతున్న మొదటి సంవత్సరం డిగ్రీ అడ్మిషన్‌లకు సంబంధించిన అంశాలు, కళాశాలలోని కోర్సులు, ఫీజులు, మేనేజ్‌మెంట్ కోటా సీట్ల వివరముల కొరకు, విద్యార్థులకు సహాయంగా ఉంచడానికిగాను స్థానిక ఎస్ఎస్‌బిఎన్ కళాశాలలో సహాయ కేంద్రం ఏర్పాటు చేయడమైంది. విద్యార్థులు, తల్లిదండ్రులు రిజిస్ట్రేషన్ సహాయం కొరకు కళాశాలను సంప్రదించవలసిందిగా కళాశాల ప్రిన్సిపాల్ సి.ప్రభాకర్‌రాజు తెలిపారు.

# రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల ఉద్యోగుల సమస్యలపై

## విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు వినతిపత్రం



విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, జులై 3 ప్రభాతవార్త

గత ప్రభుత్వ కాలంలో రాష్ట్రంలో విశ్వవిద్యాలయాల్లో రిజర్వేషన్ ఉద్యోగులపై జరిగినటువంటి అన్యాయాలు అక్రమాలపై వినతిపత్ర ంను ఆర్ఇఎఫ్‌రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ హెచ్.రామ చంద్ర ఎపి విశ్వవిద్యాల యాల అధ్యక్షుడు ఎండి నాగభూషణలు సమర్పి ంచడం జరిగింది. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ స్పందిస్తూ మీ సమస్యలు తొందరగానే పరిష్కారం అవుతుందని సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా లోకేష్‌తో మాట్లాడుతూ.. గత ప్రభుత్వ కాలంలో ప్రశ్నించిన రిజర్వేషన్ ఉద్యోగుల సంఘ నాయకులను బలవంతంగా రిటైర్మెంట్ చేయడం చార్జి నమోదు ఇవ్వడం బదిలీలు చేయడం ప్రమోషన్లు ఇ వ్వకుండా డిమోషన్ ఇవ్వడం అక్రమ కేసుల్లో ఇరికించి మానసిక క్షోభకు గురి చేశారని వినతిపత్రంలో వివరించారు.

## రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేసిన వడ్డే వెంకటేష్



ఆసుపత్రిలో బ్రడ్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

అనంతపురం కల్చరల్, జులై 3 ప్రభాతవార్త

టిఎన్‌టియుసి రాష్ట్రప్రధాన కార్యదర్శి వడ్డే కుంచపు వెంకటేష్ పుట్టిన రోజు సందర్భంగా బుధవారం జిల్లా సర్వజన ఆసుపత్రి లో గరోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రతి పుట్టి నరోజు సందర్భంగా ఇలాంటి సేవాకా ర్యక్రమాల్ని నిర్వహించ డం చాలా ఆనందంగా ఉందన్నా రు. అలాగే అన్నదానం, రక్తదా నం లాంటి సేవా కార్యక్రమాలతో ముందుకు పోతున్నామని తెలిపారు. టిడిపిలో దాదాపు 30 సంవత్సరాల నుంచి పని చేస్తూ.. అనేక కార్యక్రమాలలో పాల్గొంటూ తెలుగుదేశం పార్టీ అధికారంలో రావడానికి కృషి చేశామన్నారు. అదే విధంగా తెలుగుదేశం పార్టీ తాను చేసిన కార్యక్రమాలను గు ర్తించి టిఎన్‌టియుసి పదవి ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ భవిష్యత్తులో మరింత ముందుకు వెళ్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఎన్‌టియుసి అనం తపురం జిల్లా అధ్యక్షులు పోతుల లక్ష్మినరసింహులు, బిసి సెల్ నగరా ధ్యక్షులు వడ్డే సిమెంట్ పోలన్న, జోగి రాజేంద్ర, నాయిబ్రాహ్మణ నగర అధ్యక్షులు కడియాల కొండన్న, చిన్న సుబ్బరాయుడు, మహబూబ్ బాషా, భాస్కర్, సుధాకర్, కార్తికేయ తదితరులు పాల్గొన్నారు.

## సాగుబడిని ప్రారంభించిన రైతులు



ప్రత్యేక అలంకరణలో సీతారామ లక్ష్మణులు



సాగుబడి పూజ చేస్తున్న అర్చకులు

శింగనమల, జులై 3 ప్రభాతవార్త

ప్రతి సంవత్సరం జేష్ట మాసంలో నిర్వహించే సాగుబడి కార్యక్రమాన్ని బుధవారం మండల కేంద్రంలోని శ్రీరంగరాయుని ఆయకట్టు రైతులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వేద పండితులు సుబ్బరంగయ్య స్వామి మాట్లాడుతూ.. జేష్టమాసం అమావాశ్య దాటే రోజు మంచి రోజు చూసుకుని పేరు బలం ఉన్న వారితో కాలువలు ఐదు పారలు తీసి బొమ్మదేవరలకు పూజ చేసి గ్రామంలోని అన్ని దేవాలయాలలో పూజలు నిర్వహించి అనంతరం గంగాదేవికి పూజ చేసుకుని కాయకర్పూరం చెక్కెర దేవతలకు సమర్పించి ఆశీర్వాదం తీసుకుని రైతులందరూ చెరువులు, కుంటలు అన్ని నిండి పంటలు అన్ని బాగా పండి పశుపక్షాదులకు జీవనాధారమైన నీరు సంవృద్ధిగా ఉండాలని, మనస్ఫూర్తిగా స్వామివారికి నమస్కరించి చేసే కార్యక్రమం ఈ సాగుబడి అని ఈ సాగుబడి కార్యక్రమం శ్రీరంగరాయల చెరువులో కొన్ని దశాబ్దాలుగా వస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు అబ్దుల్ జీలాన్, నూర్ మహ్మద్, బోయ సత్యనారాయణ, నాగముని, వెంకట నారాయణ, శంకర్ నారాయణ, గుర్రప్ప, ఆదిరెడ్డి, జడేజా, చిన్న ఎర్రిస్వామి, నన్నే, మట్లగొంది అనిల్, శివపురం ఎరిస్వామి, ప్రకాష్, కూరగాయల సత్తి, కాయల సురేష్, నాగేంద్ర, ప్రభాకర్, నరసింహ్, మొద్దు, గోవిందరా యునిపేట సూరి, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

# ఎస్‌పి హామీతో ప్రజాస్వామ్య పరిరక్షణ ధర్నా వాయిదా

## - మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి



ఎస్‌పిని కలిసి వస్తున్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి

అనంతపురం సిటీ, జులై 3 ప్రభాతవార్త

ఉరవకొండలో ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం గురువారం నిర్వహించనున్న ప్రజాస్వామ్య పరిరక్షణ ధర్నాను ఎస్‌పి గౌతమిశాలి సూచనలతో వాయిదా వేసి నట్లు మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఉరవకొండ నియోజకవర్గంలో జరుగుతున్న దాడులు, దౌర్జన్యాలను నిరశిస్తూ గురువారం ప్రజాస్వామ్య పరిరక్షణ ధర్నాను నిర్వహించేందుకు వైసీపీ నేతలు సిద్ధమయ్యారు. ఈ నేపథ్యంలో జిల్లా ఎస్పీ గౌతమిశాలి బుధవారం వైసీపీ నేతలతో సమావే శమయ్యారు. మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌ఱెడ్డి ఆధ్వర్యంలోవైసీపీ నేతలు బుధశారం ఎస్పీని కలిసి ఉరవకొండ నియోజక వర్గంలో కౌంటింగ్ అనంతరం జరిగిన దాడులు, దౌర్జన్యాలను వివరించారు. ప్రధానంగా బెలుగుప్పలో శివలింగపై దాడి, ఉరవకొండ ఉపసర్పంచు వన్నప్ప ఇంటిపై దాడి, ఉరవకొండ కోఆప్షన్ సభ్యులు పామిడి సలీమ్ ఇంటిపై దాడులకు పాల్పడ టంతోపాటు పలు గ్రామాల్లో టిడిపి నేతల దౌర్జన్యాలను ఎస్పీ దృష్టికి తీసుకెళ్లారు. టిడిపి నేతల దౌర్జన్యాలకు, బెదిరింపులకు భయపడి కోఆప్షన్ సభ్యులు పామిడి సలీమ్, వన్నప్ప తోపాటు పలు కుటుంబాలు ఊరు విడిచి వెళ్లినట్లు ఎస్‌పి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై స్పందించిన ఎస్పీ దాడుల ను ఉపేక్షించబోమని, దాడు లకు పాల్పడిన వారిపై కఠినంగా వ్యవహరిస్తామ ని, అవసరమైతే రౌడీ షీట్‌ను ఓపెన్ చేస్తామని భరోసా ఇచ్చినట్లు మాజీ ఎమ్మె ల్యే విశ్వేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ఎస్పీ హామీతో ధర్నాను విరమి స్తున్నామని, న్యాయం జరుగు తుందని భావిస్తున్నట్లు తెలిపా రు. న్యాయం జరగకుంటే భవిష్యత్తు కార్యచరణ ప్రకటిచనున్నట్లు తెలి పా రు. ఎస్‌పిని కలిసిన వారిలో వైసీపీ జిల్లా అధ్యక్షులు పైలా నరసిం హయ్య, ట్రేడ్ యూని యన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెవి. రమణ, బిసి సెల్ జిల్లా అధ్యక్షులు వీరన్న, ఎంపిపి నారాయణరెడ్డి, రామచంద్రారెడ్డి, ఉరవకొండ సర్పంచు బసవరాజు, మైనార్టీ నాయకులు శర్మాస్ వలి, వన్నూరుసాబ్, మైలారంపల్లి ఇమామ్, ముస్తూరు సుంకన్న తదితరులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ పొందిన జే.ఈశ్వరయ్యకు ఘన సన్మానం



పదవీ విరమణ పొందిన జె. ఈశ్వరయ్యను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఉపాధ్యాయుడు జే. ఈశ్వరయ్య

నల్లచెరువు, జూలై 3, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోషల్ ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ పొందిన జే. ఈశ్వరయ్యకు ఉపాధ్యాయులు బుధవారం ఘనంగా సన్మానించారు. తన ఉద్యోగరీత్యా 1984లో మొదటిసారిగా జోగివారిపల్లిలో ఎలిమెంటరీ స్కూల్ స్పెషల్ టీచర్‌గా విధులు నిర్వహిస్తూ ఉపాధ్యాయుడిగా దాదాపు 40 సంవత్సరాలు ఉపాధ్యాయ వృత్తిలో విధులు నిర్వహిస్తూ 2017లో గాండ్లపెంట నుండి నల్లచెరువు జెడ్పిహెచ్ హైస్కూల్‌లో 6 సంవత్సరాల పాటు విధులు నిర్వహిస్తూ తన ఉద్యోగరీత్యా పదవీకాలం కావడంతో పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా తోటి ఉపాధ్యాయులు ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఉపాధ్యాయుడిగా తన కర్తవ్యాన్ని నిర్వర్తిస్తూ విద్యార్థులతో స్నేహపూర్వకంగా విధులు నిర్వహించి పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా పలువురు ఉపాధ్యాయులు ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయలక్ష్మి, శుభహాన్, పిడి సంధ్యా, షఫీ, శ్రీనాథ్‌రెడ్డి, అశోక్‌కుమార్‌రెడ్డి, లక్ష్మీదేవి, అనిత, శ్రీదేవి, రమాదేవి, గౌస్‌ఖాన్, శ్రీనివాసులు, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## నేటినుంచి సదరం ప్లాట్ బుకింగ్

### - అర్హులందరూ సద్వినియోగం చేసుకోండి : ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ



ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

శింగనమల, జులై 3 ప్రభాతవార్త

నేటి నుంచి సదరం ప్లాట్ బుకింగ్ అయినట్లు ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ తెలిపారు. బుధవారం ఆమె పత్రికాప్రకటన విడుదల చేస్తూ వైకల్య ధృవీకరణ పత్రాల కోసం నిర్వహించే శిబిరాలు నేటి నుంచి రాష్ట్ర వైద్య శాఖ ప్రారంభిస్తున్నట్లు జులై నుంచి సెప్టెంబవర్ వరకు జరిగే వైకల్య నిర్ధారణ పరీక్షల కొరకు ముందస్తు ప్లాట్‌బుకింగ్ ప్రక్రియ నేటి నుంచి ప్రారంభం అవుతుందని అర్హులందరూ ఈ అవకాశాన్ని సద్విని యో గంచేసుకోవాలని ఉదయం 10 గంటలకు మీ దగ్గరలోని మీ సేవా గ్రామ సచివాలయంలో ప్లాట్ బుక్ చేసుకోవాలని ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ తెలిపారు.

## విద్యార్థులకు స్టూడెంట్స్ కిట్స్ పంపిణీ



స్టూడెంట్స్ కిట్ అందచేస్తున్న ఎంఇఒ చంద్రశేఖర్

యల్లనూరు, జూలై 3 ప్రభాతవార్త

మండలంలోని కొడవండ్లపల్లి గ్రామంలోని ఎంపిపిఎస్ పాఠశాలలోని విద్యార్థులు స్టూడెంట్స్ కిట్స్‌ను బుధవారం ఎంఇఒ చంద్రశేఖర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఇఒ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా 38 పాఠశాలలకు సంబంధించి 2548 మంది విద్యార్థులకు ఈ కిట్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఇందులో బ్యాగ్స్, బూట్లు, సాక్షులు, టెక్స్ట్‌బుక్స్, యూనిఫాం, 6 నుండి 10 నోటు పుస్తకాలు వుంటాయన్నారు. వీటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎంఇఒ పేర్కొన్నారు.

## మొక్కలు నాటిన బిజెపి నాయకులు



మొక్కలు నాటుతున్న బిజెపి నాయకులు

తాడిపత్రిఅర్బన్, జూలై 3 ప్రభాతవార్త

పట్టణంలోని సిబి రోడ్డు మధ్యన డివైడర్‌లో బిజెపి నాయకులు బుధవారం మొక్కలు నాటారు. దేశ ప్రధాని నరేంద్రమోడి అమ్మకు వందనం కార్యక్రమంలో భాగంగా దేశ ప్రజలు వారి అమ్మ పేరు మీద ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని పిలుపు నివ్వడంతో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి బిజెపి కర్నూల్ జిల్లా ఇన్‌చార్జ్ అంకాల్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశంలో వేసవికాలంలో ఉష్ణోగ్రతలు 45 నుండి 50 డిగ్రీల వరకు చేరుతుండడం మనం చూశామన్నారు. కావునా ప్రతి ఒక్కరు మొక్కలను నాటాలన్నారు. ఎందుకంటే మొక్కలు మన జీవనాదారం కావునా వాటిని సంరక్షించాల్సి న అవసరంఎంతైనా వుందని వారు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతాపార్టీ జిల్లా ఉపాధ్యక్షులు సింగరి లక్ష్మినారాయణ, తాడిపత్రి పట్టణ అధ్యక్షులు ఆంజనేయులు, పట్టణ ప్రధాన కార్యదర్శి కృష్ణమోహన్, పట్టణ ఉపాధ్యక్షులు నాగేశ్వరరావు, మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు అమరవాణి, ఎస్‌సి మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు మందాల శివ, తేజ, ఒబిసి మోర్చా జిల్లా నాయకులు చెన్నా రంగనా యకులు, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి బాలకంబగిరి, సంచారజాతుల జిల్లా అధ్యక్షులు వీరభద్ర, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## యాడికి వృద్ధాశ్రమంలో అన్నదానం



వృద్ధులకు భోజనం వడ్డిస్తున్న దృశ్యం

యాడికి, జూలై 3 ప్రభాతవార్త

మండల కేంద్రం కమలపాడు రోడ్డు, రాఘవేంద్రకాలనీలో వు న్న అగాపే ఆశ్రమంలో బుధ వారం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సాగిబండ యో నా, మార్తమ్మ దంపతుల కుమా రుడు అరుణ్‌బాబు జయ ంతిని పురస్కరించుకుని ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆశ్రమ నిర్వాహకులు ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బంధువులు, మిత్రులు, కుమారి, లలిత, అరుణ్‌బాబు, అల్లుడు సురేష్, లెక్చరర్ కుమార్, కృష్ణ మూర్తి, చౌదరి, విశ్వం, జనసేన సునీల్, కెవి మోహన్, బిసురవి, మనోహర్, కుమార్, వృద్ధులు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఇన్‌చార్జ్ ఈఓఆర్‌డిగా నసీమా



నూతన ఇన్‌చార్జ్ ఈఓఆర్‌డి నసీమా

నల్లచెరువు, జూలై 3, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని అభివృద్ధి కార్యాలయం నందు బుధవారం మండల ఇన్‌చార్జ్ ఈఓర్‌డిగా నసీమా ఎంపిడిఓ రాణమ్మకు విధులకు జాయినింగ్ లెటర్ అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా నసీమా మాట్లాడుతూ మహమ్మదాబాద్ నుండి ఇన్‌చార్జ్ ఈఓఆర్‌డిగా నల్లచెరువు మండలానికి రావడం జరిగిందని, నల్లచెరువు మండలంలోని కదిరి పూల కుంట, ఉభిచెర్ల గ్రామాలలో సందర్శి ంచి పెండింగ్‌లో ఉన్నటువంటి హౌసింగ్, వెరిఫికేషన్‌పై వెంటనే పూర్తి చేయాలన్నారు. మండలంలోని ప్రజలకు అందుబాటులో ఉంటామని తెలియజేశారు.

## మాజీ ఎమ్మెల్యే దినకర్మకు హాజరైన మాజీ డిజిపి



కార్యక్రమంలో పాల్గొన్న మాజీ డిజిపి శివశంకర్‌రెడ్డి

ముదిగుబ్బ, జూలై 3 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే మలకవేముల వెంకటరెడ్డి గత వారం రోజుల క్రితంనఅనారోగ్య ంతో మృతి చెందారు. వెంకట రెడ్డి దినకర్మను బుధవారం తన స్వగ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, ఆమె తల్లిదండ్రులు కేరళ మాజీ డిజిపి శివశంకర్‌రెడ్డి దంపతులు హాజరై వెంకటరెడ్డి కుటుంబసభ్యులను తమ ప్రగా ఢసానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా మాజీ డిజిపి మాట్లాడుతూ తెలు గుదేశం పార్టీ ఆవిర్భావం నుండి ఎన్‌టి రామారావు హయాంలో వెంకటరెడ్డి ఎమ్మెల్యే గెలుపొందడం ఆ తరువాత నేటి వరకు ఆయన పార్టీలో తమ సేవలు అందించడం పట్ల గ్రామీణ ప్రాంతాల్లో సైతం వెంకటరెడ్డికి మంచి గుర్తింపు వుందన్నారు. పార్టీ అధికారంలో వున్నా లేకున్నా ఇప్పటి వరకు తనవంతు సాయంగా తమ వద్దకు సాయం కోరి వచ్చిన వారికి నేనున్నా నంటూ తనవంతు సాయం చేసేవారని పేర్కొన్నారు. ఈ కార్యక్ర మానికి అమడగూరు మాజీ జెడ్‌పిటిసి శ్రీనివాసరెడ్డి, నాగేంద్రరెడ్డి, ప్రసాద్, రెడ్డప్ప, తదితరులు హాజరయ్యారు.

## ఉపాధ్యాయ, ఉద్యోగులకు పూర్తి స్థాయి నగదు రహిత వైద్య సదుపాయం కల్పించాలి - ఎన్‌టిఎ నేతలు



సత్యకుమార్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, జులై 3 ప్రభాతవార్త

ఉపాధ్యాయ, ఉద్యోగులకు పూర్తి స్థాయి నగదు రహిత వైద్య సదుపాయం కలి ్పంచాలని ఎన్‌టి ఎ (నవ్యాంధ్ర టీచర్స్ అసోషియే షన్) రాష్ట్ర అధ్య క్షులు, కార్యదర్శిలు కరణం హరికృష్ణ, మాగంటి శ్రీనివాసరావు, రాష్ట్ర ఉపాధ్య క్షులు నాగేంద్ర, రాష్ట్ర కార్యదర్శి శేష పనణీలు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రులు వై.సత్యకు మార్‌ని కలిసి విజ్ఞప్తి చేశారు. ఉద్యోగుల ఆరోగ్య పథకం పటిష్టంగా అమలు జరపా లని విన్నవించారు. అత్యవసరం సేవలు అన్ని ప్రభుత్వ, ప్రైవేటు హాస్టల్స్‌లో ఉచితంగా అందించాలని కోరారు.

04ATP03_04ATP03.qxd 03-07-2024 PM 10:34 Page 1



# మెగా డిఎస్సీ ఉచిత కోచింగ్ సెంటర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు



కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం టౌన్, జులై 3 ప్రభాతవార్త

అనంతపురం జిల్లాలోనే కళ్యాణదుర్గం నియోజకవర్గంలో అత్యధికంగా చదువుకున్న యువత ఉండటం, గత జగన్ ప్రభుత్వం పదేళ్ల ఎలాంటి ఉద్యోగ అవకాశం లేక నిరుత్సాహంలో ఉన్న యువత కోసం ఎన్నికల ము ందు తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే మెగా డిఎస్సీపై సంతకం చేయడంతో క ళ్యాణదుర్గం ప్రాంతంలో యువత కోసం కళ్యాణ దుర్గం ఎమ్మెల్యేగా సురేంద్రబాబు ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే ఉచిత మెగా డిఎస్సీ కోచింగ్ సెంటర్ ప్రారంభించాలని సంకల్పించారు అందులో భాగంగా నేడు కళ్యాణదుర్గం మార్కెట్ యార్డులో ఉచిత మెగా డిఎస్సీ కోచి ంగ్ సెంటర్‌ను ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు మాట్లాడుతూ.. గత ఐదేళ్ల ఉద్యోగ ప్రకటనలు రాక అనేక ఉద్యమాలు చేసి నానా ఇబ్బందులు పడ్డా రని, ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే మొదటి సంతకమే డిఎస్సీపై చేయడం చాలా సంతోషదాయకం, మెగా డి ఎస్సీలో ఎక్కువ పోస్టులు సాధించిన కళ్యాణదుర్గం ప్రాంతం పేరును రాష్ట్ర వ్యాప్తంగా గుర్తించేలా చేయాలి. మన రాష్ట్రం లో గ్రూప్ వన్‌లో మొదటి ర్యాంకర్‌గా నిలిచి కళ్యాణదుర్గం ఆర్డిఓ ఉండటం మీ అందరికీ స్ఫూర్తి దాయకం, మన విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఉం డటం, ఆయన కష్టపడే వ్యక్తి విద్యార్థులు కష్టాలు తెలుసుకుని మరిన్ని పోస్టు లు తీసుకువస్తారన్న నమ్మకం ఉందన్నారు. ప్రతి ఒక్కరూ కష్టపడి చదివి అందరూ ఉద్యోగాలు పొందాలని కోరారు. కోచింగ్ సెంటర్ ప్రారంభానికి ఆర్డి ఓ రాణి సుస్మిత, తెలుగుదేశం పార్టీ నాయకులు డిఎస్సీ అభ్యర్థులు తరలివచ్చారు.

# అభివృద్ధే మా లక్ష్యం

## - గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం



టిడిపి కార్యాలయం ముందు రోడ్డుపై వాదులాడుకుంటున్న ఆపార్టీ శ్రేణులు

పామిడి, జులై 03 ప్రభాతవార్త

అభివృద్దే మా లక్ష్యం అని గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పేర్కొన్నారు. పట్టణంలోని టిడిపి కార్యాలయం నందు బుధవారం మండల పరిదిలోని నీలూరు, గజరాంపల్లి, దేవర పల్లి, జి.కొట్టాల, రామగిరి గ్రామ పంచాయతీల పార్టీ శ్రేణులతో గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం సమావేశాన్ని నిర్వ హించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు ద్వారనే రాష్ట్రాభివృద్ధి ప్రజాభ్యున్నతి సాధ్యం అన్నారు. గుంతకల్లు నియోజకవర్గాన్ని అగ్రగామిగా నిలుపుతామని ప్రత్యే కించి పామిడిని అభివృద్ధి పథంలో నడిపిస్తామని తెలిపారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై శ్రేణులను అడిగి తెలుసుకున్న ఆయన వాటి ని పరిష్కరిస్తామంటూ ఎన్నికల్లో పార్టీ గెలుపుకు శ్రమించిన ఎన్డీఏ కూటమి పార్టీల శ్రేణులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఎన్డీఏ కూటమి శ్రేణులకు అండగా ఉంటామని వారికి అన్నివిధాల తగిన గుర్తింపును ఇస్తా మని భరో సా ఇచ్చారు. ఈక్రమంలో ప్రభుత్వ చౌకా దాన్యపు డిపోల డీలర్లు, గ్రామీణ ఉపాది హామి పథకం ఫీల్డు అసిస్టెంట్ పోస్టులకు టిడిపి శ్రేణుల మధ్య పోటాపోటీ నెలకొనగా ఆయా పోస్టులను ఆశిస్తున్న ఒక వర్గం రెండు న్నరేళ్ళు మరో వర్గం రెండున్నరేళ్ళు ఉండాలని ఎమ్మెల్యే గుమ్మనూరు జయ రాం సూచించారు. ఆయా పోస్టులు తమకే దక్కాలని కొందరు కాదు కాదు మాకే దక్కాలని మరికొందరు పార్టీ కార్యాలయం కిందకు చేరుకుని నడిరొడ్డుపై ఒకరిపై మరొకరు ఆరోపణలను సందించుకుంటూనే వాధులాడు కోగా అక్కడ యుద్ద వాతావరణం నెలకొనగా అక్కడే ఉన్నటువంటి పోలీసులు వారిని అక్కడ నుండి పంపించి వేయటం గమనార్హం. పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యేతో చర్చించి కిందికి వచ్చిన శ్రేణులు రోడ్డుపై ఆరోపణలు సందించుకుంటూ వాధు లాడుకోవటాన్ని చూసిన పలువురు ఇకపై గ్రామాల్లో వారి మద్య ఘర్షణలు చేలరేగే ప్రమాదం ఉందని వాఖ్యానిస్తుం డటం చర్చానీయాంశంగా మారింది. అంతకుముందు గుంతక ల్లు ఎమ్మెల్యేగా విజయం సాధించి మొద టిసారిగా పామిడికి వచ్చిన గుమ్మ నూరు జయరాం పట్టణంలోని ఎన్టీఆర్, వాల్మీకి మహర్షి విగ్రహాలకు పూల మాలలతో నివాళులు అర్పించిన ఆయనకు ఎన్డీఏ కూటమి పార్టీల శ్రేణులు ఘనస్వాగతం పలికారు. టిడిపి నాయకులు గుమ్మ నూరు ఈశ్వర్, కత్రిమల ప్రభాకర్‌చౌదరీ, బొల్లు శ్రీనివాసరెడ్డి, ఆర్.ఆర్. రమేష్, ముసలి రెడ్డి, జింకల సంజీవకుమార్, రాజేష్‌నాయక్, దాసరి లక్ష్మి కాంతమ్మ, జన సేనపార్టీ అద్యక్షులు ధనుంజయ, బిజెపి అద్యక్షులు అంజి నాయక్, ఆయా గ్రామపంచాయతీల టిడిపి శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# సెల్ఫ్ లోడింగ్ కాంక్రీట్ మిక్చర్ వాహనాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## - జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్



కాంక్రీట్ మిక్చర్ వాహనాన్ని ప్రారం భిస్తున్న జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం కలెక్టరేట్, జూలై 3 ప్రభాతవార్త

స్టాండప్ ఇండియా పథకం కింద అందించిన సెల్ఫ్ లోడింగ్ కాంక్రీట్ మిక్చర్ వాహనాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ పేర్కొన్నారు. బుధవారం అనంతపురం కలెక్టరేట్‌లోని స్టాం డప్ ఇండియా పథకం కింద మంజూరైన రాజమ్మ ఎంటర్‌ప్రైజ్, సర్వీసెస్ యజమానురాలు రాజమ్మకు సెల్ఫ్ లోడింగ్ కాంక్రీట్ మిక్చర్ వాహనాన్ని జిల్లా కలెక్టర్ అందచేశారు. ఈ వాహనానికి కెనరా బ్యాంకు ఎస్ఎంఈ బ్రాంచ్ అనంతపురం నుండి రుణాన్ని స్టాండప్ ఇండియా పథకం కింద మంజూరు చేశారు. ప్రాజెక్ట్ విలువ 48 లక్షల రూపాయలకు గాను కెనరా బ్యాంకు వారు 36 లక్షల రూపాయల రుణాన్ని ఇవ్వడం జరిగింది. ఈ వాహనానికి ఇండస్ట్రియల్ పాలసీ 2023-24 పాలసీలో 45 శాతం దాదాపు 21 లక్షల రూపాయల పెట్టుబడి రాయితీని జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జరిగే డిఐఈపిసి సమావేశంలో మంజూరు చేయడం జరుగుతుంది. ఈ సందర్భం గా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్టాండప్ ఇండియా పథకం కింద జిల్లాలోని ప్రతి బ్యాంకు బ్రాంచ్ వారు కనీసం ఇద్దరికి ( ఒక ఎస్సి, ఎస్టి ప్లస్ మహిళ) ఖచ్చితంగా ఈ ఆర్థిక సంవత్సరంలో రుణాలు ఇచ్చే లా చర్యలు తీసుకోవాలని ఎల్‌డిఎంని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి నాగరాజరావు, ఇండియన్ నర్సి ంగ్‌రావు, బ్యాంకు మేనేజర్ రాహుల్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# 7న యాదవ కళ్యాణ మండపంలో జాబ్ మేళాకు తరలి రండి ఎమ్మెల్యే ఎంఎస్.రాజు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎంఎస్.రాజు

మడకశిర టౌన్, జులై 3 ప్రభాతవార్త

ఎన్నికల ముందు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన మేనిఫెస్టోలో భాగంగా వృద్దులు, వితంతువులు, ఒంటరి మహిళ వికలాం గులు పెన్షన్లను పెంచుతామని ఏదైతే హామీ ఇచ్చారో ఆ మాటకు కట్టుబడి జూన్ 1వ తేదిన ఉదయం 6 గంటలకు రాష్ట్ర వ్యాప్తంగా సాయంత్రం 6 గంటల వరకు ఇంటింటికీ పెన్షన్ దిగ్విజయంగా తెలుగుదేశం ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు ఆదేశాల మేరకు అందరికీ పెన్షన్లు ఇవ్వడం జరిగిందన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ముఖ్యమంత్రి ఎన్డీయే కూటమితో ఎన్నికల మేనిఫెస్టోతోపాటు స్థానిక నాయకులతో కలిసి ప్రత్యేక మేనిఫెస్టోని విడుదల చేశామన్నారు. అందులో భాగంగానే మడకశిర నియోజకవర్గానికి పరిశ్రమలు తీసుకువచ్చి వలసలను నివారిస్తూ నిరుద్యోగ సమస్యను తీర్చడంలో భాగంగా మండల పరిధిలోని ఆర్ అనంతపురం, అగళి, గాయత్రి కాలనీల వద్ద పారిశ్రామిక వాడలో పరిశ్రమలు తరలివచ్చేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. దీంతోపాటు 10వేల ఎకరాల్లో సోలార్ ప్లాంట్‌నిర్మించ బోతున్నట్లు ఇందులో భాగంగానే తొలుత ఐదువేల ఎకరాల్లో సోలార్ ప్లాంట్ ఏర్పాటుకు శ్రీకారం చుట్టామన్నారు. ఈ ప్లాంట్ ఏర్పాటుతో విద్యుత్ ఉత్పత్తితోపాటు స్థానిక నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు పరోక్షంగా కల్పించబోతున్నట్లు ఆయన పేర్కొన్నారు. అన్న క్యాంటీ న్లను రాష్ట్ర వ్యాప్తంగా ప్రారం భించబోతున్నామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబా బునాయుడు ఏదైతే మేనిఫెస్టో లో ప్రవేశ పెట్టారో వాటిని అన్నింటిని అమలు చేసే దిశగా ప్రయత్నాలు జరుగుతున్నా యని, టిడిపి, బిజెపి, జనసేన పార్టీల మేనిఫె స్టోను 100కు 100 శాతం అమలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తేదేపా ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్‌మూర్తి, సత్యసాయి జిల్లా మైనార్టీ అధ్యక్షులు భక్తర్, కౌన్సి లర్ నరసింహరాజు తదితరులు పాల్గొన్నారు.

# బాల్యవివాహాలను నిర్మూలిద్దాం.... జడ్పీసీఈఓ



మాట్లాడుతున్న జెడ్పీసీఈఓ నదియాదేవి



విద్యార్థినిలతో కలిసి ర్యాలీ నిర్వ హిస్తున్న ఆయా శాఖల అధికారులు



విద్యార్థులతో కలిసి మానవ హారం చేస్తున్న ఉద్యోగులు..

డి.హీరేహాళ్, జూలై 03 ప్రభాతవార్త:

కర్ణాటక సరిహద్దు మండలాల్లో అవగాహన లోపంతో జరుగుతున్న బాల్యవివాహాలు నిర్మూలించేందుకు ప్రతి పౌరుడు నడుం బిగించాలని జడ్పీసీఈఓ నదియాదేవి పిలుపునిచ్చా రు. బుధవారం డి.హీరేహాళ్ మండల కేంద్రంలోని కేజీబీవి పాఠశాలలో బాల్య వివాహాల నిర్మూలన, వేధింపు లు తదితర అంశాలపై విద్యార్థినులకు ఆయా శాఖల అధికారులు, సిబ్బందితో కలిసి నిర్వహించిన సమావేశంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన అనంతరం ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికలు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అదిరోహించి మీ ఆశయాలను సాధిస్తూ గమ్యాన్ని చేరుకోవాలని ఆమె సూచించారు. ఈ సమావేశంను జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్ ఆదేశాల మేరకు జిల్లాలోని 8మండలాల్లో శిశు సం క్షేమ ప్రాజెక్టు డైరెక్టర్ బిఎన్.శ్రీదేవి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బాల్య వివాహాలు గృహ హింస, పిల్లలకు సంబంధించిన చట్టాలు, ఫోక్సో చట్టం మరియు చైల్డ్ హెల్ప్ లైన్ సర్వసెస్ గురించి అవగాహన సదస్సు లు నిర్వహించడం జరుగుతోందని ఆమె చెప్పారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు, పిల్లలకు గల హక్కులు, చట్టాల గురించి కేజీబీవి పిల్లలతో కలిసి కేజీబీవి స్కూల్ నుంచి బస్టాండ్ వరకు అక్కడి నుంచి తిరిగి కేజీబీవి స్కూల్ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించడం ఎందరికో అవగాహన కలిగింద న్నారు. స్కూల్ డ్రాప్ అవుట్స్ ఉన్న వారిని అందరిని తిరిగి స్కూల్లో చేర్పిం చాలని, టీచర్స్ పిల్లల పట్ల స్నేహభావం కలిగి పిల్లలకు మంచి విద్యాబు ద్దులు నేర్పించాలని ఆమె సూచించారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా మంచి మెసేజ్ పిల్లలకు, ప్రజ లకు చేరుతుం దని, ఇలాంటి అవగాహన సదస్సు లు ఇంకా ఏర్పాటు చేసి గ్రామాలలో అవగాహన కల్పించాలని సూచించారు. సిడిపిఓ ప్రభావతి మాట్లాడుతూ బాల్య వివాహాలు చేయడం వలన కలిగే అనర్థాలు మరియు పిల్లలపై జరిగే లైంగిక దాడులను ఆపడానికి శిశు సంక్షేమ శాఖ వారు ప్రత్యేక చర్యల ద్వారా పిల్లలకు మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. జిల్లా బాలల పరిరక్షణ సమితి నుండి డిసిపిఓ మంజునాథ్ మాట్లాడుతూ జునైల్ జస్టిస్ యాక్ట్ గురించి క్షుణ్ణంగా వివరిం చారు. చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ వెంకటేశ్వరి మాట్లాడుతూ పిల్లలకు హక్కులతో జీవించే హక్కు, రక్షణ పొందే హక్కు, అభివృద్ధి చెందే హక్కు, భాగస్వా మ్యపు హక్కుల గురించి పిల్లలకు క్షుణ్ణంగా వివరించారు. అదే విధంగా తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలు మరియు నిర్లక్ష్యానికి గురైన పిల్లలకు సంబంధించి ఇన్స్టూషినల్ కేర్ సర్వీసెస్ ఏవిధంగా వారికి అందు బాటులో ఉన్నాయన్న విషయాలను వివరి ంచారు. దత్తతుకు సంబందించి ఈ కార్యక్రమంలో అవగాహన కల్పించారు. చిన్న పిల్లలకు గుడ్ టచ్ బ్యాచ్ టచ్ గురించి కూడా స్కూల్లో అవగాహన కల్పించాలని ఆమె తెలియజేశారు. ఎంపిడిఓ శ్రీ రఘునాథ్, తహాసీల్దార్ ఈశ్వర్‌రెడ్డి, చైల్డ్ మ్యారేజెస్‌ను నిర్మూలించడానికి తగు చర్యలు చేపడ తామని, అందుకు సంబందించిన అవగాహన సదస్సు కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు. మాజీ ఎంపిపి ఎస్.పుష్పావతి మాట్లాడుతూ చైల్డ్ మ్యారేజ్ నిర్మూలనకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ అవగాహన సదస్సులో చిన్నారులు గుడ్, బ్యాడ్ టచ్ పైన మరియు బాల్య వివాహాల పైన మరియు అమ్మాయి పుట్టినప్పటి నుండి యుక్త వయస్సు వచ్చేవరకు ఆడపిల్లలు ఎదుర్కొంటున్న సమస్యలను పాటల రూపకంగా మరియు డాన్స్ రూపకంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాజాతర సిబ్బం దిచే జోగిని బసివిని వ్యవస్థపైన జరిగే లైంగిక దాడులను ఎదుర్కొనుటకు మరియు చట్టపరమైన చర్యల గురించి అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. కేజీబివిలో అవగాహన సదస్సు అనంతరం శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వ ర్యంలో ఓబుళాపురం గ్రామంలో గ్రామ సభ నిర్వహించి కళాజాతర వారిచే బాల్య వివాహాల నిర్మూలనకై మరియు జోగిని, బసివిని వ్యవస్థ నిర్మూలనకై లైంగిక నేరాలకు పాల్పడితే ఎటువంటి చట్టపరమైన చర్యలు ఉంటాయన్న అంశాలపై జిల్లా అధికారులతో కలిసి అవగాహన సభ ఏర్పాటు చేయ డమైంది. ఈ కార్యక్రమంలో చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి వెంకటేశ్వరి, గృహ హింస సెల్ నుండి లీగల్ కౌన్సి లర్ నర్మదా మరియు సిబ్బంది రమాదేవి, చైల్డ్ హెల్ప్‌లైన్ కోఆర్డీనేటర్ కృష్ణ మాచారి, కేజీబివి ఇన్‌చార్జ్ ఎస్.ఓ సురేఖ, కేజీబివి సిబ్బంది, ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి, ఎంఈఓ లక్ష్మన్న, సన్నవోర్‌బాషా, మెడికల్ నాజనీన్, హెల్త్ సూపర్వైజర్ జి.శాంతకుమారి, జిఎంఎస్‌కే మెడికల్ సిబ్బంది, అంగన్వాడి సూపర్వైజర్ నాగరత్న, అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

# విశాల ఫెర్రర్‌ను కలిసిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి



అనంతపురం, జులై 3 ప్రభాతవార్త ప్రతినిధి

ఆర్డిటి ప్రోగ్రామ్ డైరెక్టర్ హాంఛూ ఫెర్రర్ సతీమణి విశా ల ఫెర్రర్‌ను పుట్టపర్తి ఎమ్మె ల్యే పల్లె సింధూరరెడ్డి ఆమె భర్త పల్లె కిషోర్ మర్యాద పూ ర్వకంగా కలిశారు. ఆర్డిటి కార్యాలయంలో విశాల ఫెర్ర ర్‌ను శాలువాతో సత్కరించారు.

ఈ సందర్భంగా ఆర్డిటి సంస్థ ఉమ్మడి జిల్లా పరిధిలో అనేక సేవా కార్యక్రమాలు చేపడుతుందని కొనియాడారు. పలు విషయాల పై పల్లె సింధూరారెడ్డి, పల్లె కిషోర్, విశాల ఫెర్రర్‌తో చర్చించారు. ఈ కా ర్యక్రమంలో బాలాజీ ఎంబిఏ కళాశాల ప్రిన్సిపాల్ సుబ్బారావు పాల్గొన్నారు.

పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర దంపతులతో విశాల ఫెర్రర్

# వైసీపీకి గుడ్ బై చెప్పిన మున్సిపల్ వైస్ చైర్మన్, కౌన్సిలర్లు

## - ఎమ్మెల్యే అమిలినేని సమక్షంలో పసుపు కండువాలు కప్పుకునన కౌన్సిలర్లు



కళ్యాణదుర్గం టౌన్, జులై 3 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం పట్టణం మున్సిపల్ వైస్ చైర్మన్ తిమ్మప్పతో సహా మరో ముగ్గురు మహిళా కౌన్సిలర్లు 13వ వార్డు కౌన్సిలర్ గంగమ్మ, 17వ వార్డు కౌన్సిలర్ బాలా రాజేశ్వరి, 18వ వార్డు కౌన్సిలర్ మహాలక్ష్మిలు, వైసీపీ పార్టీకి గుడ్ బై చెప్పి అభివృద్ధి కోసం కళ్యాణదుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్రబాబు సమక్షంలో పసుపు కండువా కప్పుకుని తెలుగుదేశం పార్టీకి చేరారు.

కార్యక్రమంలో తెలుగుదేశ ంపార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

# మొక్కలు నాటి వాటిని సంరక్షించాలి

## - ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు



మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే సురేంద్రబాబు



కిట్లను అందజేస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం టౌన్, జులై 3 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం పట్టణంలోని అత్యంత ప్రత్యేకత కలిగిన పాఠశాల కరణం చిక్కప్ప ఉన్నత పాఠశాలలో హరిత అనంత కార్యక్రమ ంలో భాగంగా మొక్కలు నాటడం, పాఠశాల విద్యార్థులకు కిట్లు పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేం ద్రబాబు విచ్చేసి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మొ క్కలు నాటి వాటిని సంరక్షిస్తే అవి భవిష్యత్తులో ఎన్నో రకాలుగా ఉప యోగపడుతాయని తె లిపారు. అలాగే విద్యార్థులు మంచి విద్యను అభ్య సించి సమాజంలో మంచి పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్ర మంలో మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపా ధ్యాయులు, ఉపాధ్యా యులు, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డునకు ఎంపిక చేయుటకు దరఖాస్తులు ఆహ్వానం

అనంతపురం న్యూటౌన్, జులై 3 ప్రభాతవార్త

జిల్లాలో అన్ని యాజమాన్యములకు చెందిన ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలో పని చేయుచున్న ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయుల నుంచి 2024 సంవత్సరమునకు జాతీయ స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డునకు ఎంపిక చేయుటకు దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి బి.వరలక్ష్మి పేర్కొన్నారు.

ఉపాధ్యాయులు కనీసం 10 సంవత్సరాలు సర్వీసు పూర్తి చేసి ఉండాలి, దరఖాస్తు చేయుటకు కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ పొందుపరిచిన మార్గ దర్శకాలు డివో బ్లాక్ స్పాటలో చూడాలని సూచించారు. దరఖాస్తు కొరకు సంబంధిత వెబ్ సైట్‌లో చూడవచ్చన్నారు. ఈ ప్ర క్రియలో ఆన్‌లైన్ దరఖాస్తులు మాత్రమే స్వీకరించబడుతాయి.

మాన్యువల్ దరఖాస్తులు స్వీకరించబడవు అన్న అంశాన్ని అందరూ గుర్తించగలరని, అలాగే అభ్యర్థులందరూ తమ దరఖాస్తులను ఆన్‌లైన్‌లో నమోదు చేసి తరువాత తమ ధృవీకరణ అధికారి ద్వారా వాటిని ధృవీకరింపచేసి జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయమునకు ఈ నెల 15లోపు పంపాలని తెలిపారు.